# జర్నలిజం.. కేవలం వార్త కాదు–ఉద్యమం!

## 10వ వసంతంలోకి అడుగుపెడుతున్ననేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్

*ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలిచిన పాత్రికేయుల హక్కులు, గౌరవం, భద్రత కోసం పుట్టిన ఉద్యమమే నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (NARA). వార్తల వెనుక ఉన్న వాస్తవాల కోసం, ప్రజల కోసం, న్యాయం కోసం కలం యోధులుగా రాత్రింబగళ్లు శ్రమించే జర్నలిస్టులకు ఒక రక్షణ కవచం అవసరమని నమ్మిన కొద్దిమంది పాత్రికేయుల ఆలోచనగా 2015లో ప్రారంభమైన ఈ సంస్థ, నేడు వేలమంది జర్నలిస్టుల ఆశాకిరణంగా దేశవ్యాప్తంగా గళం వినిపించే శక్తిగా అవతరించింది. ఇది కేవలం ఒక సంఘం కాదు – "పెన్‌కి అర్థం చెప్పిన ఉద్యమం, జర్నలిస్టుల హక్కుల కోసం అహర్నిశల పోరాటం." పాత్రికేయుల రక్షణ, సంక్షేమం, గౌరవప్రదమైన జీవనానికి మార్గం చూపుతూ, ప్రతి జర్నలిస్టు మనసులో విశ్వాసాన్ని నింపిన ఈ సంస్థ ఇప్పుడు తన ప్రేరణాత్మక పయనంలో పదవ వసంతంలోకి అడుగుపెడుతోంది. ఇది జర్నలిజం యొక్క విలువలు, నైతికత, ధైర్యం, సమాజ పట్ల బాధ్యతను ప్రతిబింబించే మహత్తర ఘట్టం.*







**హైదరాబాద్/అమరావతి, ఎల్లో సింగం ప్రత్యేక ప్రతినిధి:**
ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం అనేది మాట కాదు – అది బాధ్యత. ఆ బాధ్యతను భుజాన వేసుకుని రాత్రింబగళ్లు శ్రమించే పాత్రికేయులకు ఒక రక్షణ కవచం కావాలని, ఒక నమ్మకమైన వేదిక ఉండాలని అనుకున్న కొద్దిమంది జర్నలిస్టుల కల.. అదే నేడు వేలమంది జర్నలిస్టుల ఆశాకిరణంగా మారిన సంస్థ – నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (నారా) జర్నలిజం అంటే కేవలం వార్తలు రాయడం కాదు – ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం అనే పేరు తెచ్చిన ఈ వృత్తి, సమాజం కోసం నిరంతరం పోరాడే ఉద్యమం. ఆ ఉద్యమానికి అండగా నిలిచిన శక్తి "నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్" (నారా). పాత్రికేయుల హక్కుల రక్షణ, సంక్షేమం, గౌరవప్రదమైన జీవనానికి అవకాశం కల్పించడమే లక్ష్యంగా ఈ సంస్థ 2015 అక్టోబర్ 26న స్థాపించబడింది. ఈ రోజు, 09 సంవత్సరాల అహర్నిశల ప్రయాణం పూర్తి చేసుకుని, జర్నలిస్టుల ఆశాకిరణంగా 10వ వసంతంలోకి అడుగుపెడుతోంది! జర్నలిస్టుల సంక్షేమం, రక్షణ కొరకు స్థాపించిన "నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్" జర్నలిస్టుల కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపటానికి జాతీయ స్థాయిలో అవిశ్రాంత పోరాటం చేస్తూ అనతికాలంలోనే భారతదేశంలో అత్యధిక సభ్యులు కలిగి జర్నలిస్టుల గుండెచప్పుడు గా అగ్రభాగంలో నిలిచింది. పాత్రికేయుల శ్రేయస్సు కోసం ఎక్కని మెట్టు లేదు, తొక్కని గడప లేదు, మొక్కని దైవం లేదు, చివరికి ఎదుర్కోని అవమానమూ లేదు. అయినా ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లి జర్నలిస్టులకు ఒక ఆశాకిరణంగా చిరస్థాయిగా నిలిచిపోయింది "నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్"..! ఎన్.ఎ.ఆర్.ఎ ఆవిర్భావం నుంచి జర్నలిస్టుల కి దీర్ఘకాలిక ప్రయోజనాలే ముఖ్య లక్ష్యంగా కృషి చేస్తూ వస్తుంది. జర్నలిస్టులు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి జర్నలిస్టు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల పై దాడులు అరికట్టడానికి జర్నలిస్టుల రక్షణ కోసం కఠిన చట్టాలు కావాలని అనే ప్రధాన డిమాండ్ల తో గల్లీ నుంచి ఢిల్లీ వరకూ ప్రజా ప్రతినిధులను, ఉన్నత అధికారులను కలిసి జర్నలిస్టుల హక్కుల సాధన కోసం అలుపెరగని పోరాటం చేసింది "నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్".. జర్నలిజం మూలాలను బ్రతికించి, జర్నలిస్టుల విలువను పెంచడానికి "నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్" అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది..

### హక్కుల రక్షణలో అగ్రగామి శక్తి

"జర్నలిస్టు అంటే ఎవరో ఒకరిని గురించి రాసేవాడు కాదు ు సమాజం కోసం నిలబడేవాడు." కానీ జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు, కేసులు పెరుగుతున్న నేటి కాలంలో, నారా ఆ జర్నలిస్టుల వెనుక ధైర్యంగా నిలబడి, న్యాయ పరంగా అండగా ఉంది. ప్రతి రాష్ట్రంలో జర్నలిస్టు లీగల్ సెల్ ఏర్పాటు చేయడం, ప్రెస్ కౌన్సిల్ యాక్ట్, వర్కింగ్ జర్నలిస్ట్స్ యాక్ట్, ఐపీసీ వంటి చట్టాలపై అవగాహన కల్పించడం, అవసరమైతే కోర్టుల్లోనూ సహాయం చేయడం – ఇవే నారా ప్రత్యేకత.

### ఇది కేవలం సంస్థ కాదు
### "పెన్ కోసం పోరాడే యోధుల సైన్యం."

పాత్రికేయుల రక్షణ కొరకు చట్టాలను కఠినతరం చేయకపోతే ' మరో – స్వాతంత్రపోరాటమే ' అని జర్నలిస్టుకు అండగా నిలిచింది నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్. రాజకీయ పార్టీల కు అతీతంగా కలం కట్టుబాట్లు మాత్రమే పరమావధిగా అలుపెరుగని ప్రయాణం చేస్తూ విమర్శకుల తో సైతం జేజేలు పలికిస్తూ.. ఎదురైన ప్రతి 'అసహన – సన్నివేశాల ' నీ తమ ప్రయాణానికి నూతన ఉత్సాహ బాటలుగా నిర్మితం చేసుకుంటూ అహర్నిశలూ ప్రయాణాన్ని కొనసాగిస్తుంది నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్. జర్నలిస్ట్ లకు న్యాయం జరిగేంత వరకూ వారి ఆవేదన లను "ఎన్.ఎ.ఆర్.ఎ" వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్రబాబు ఎప్పుడూ ముక్త కంఠంతో ఘోషిస్తూనే ఉన్నారు. కొత్త తరం జర్నలిస్టులకు నూతన దిశ డిజిటల్ యుగంలో వార్తలు వేగంగా మారుతున్నాయి. నిజాన్ని తేల్చే కంటే ముందు "వైరల్" అయ్యే కాలంలో, నారా జర్నలిజాన్ని తిరిగి విలువల దిశగా నడిపిస్తోంది. ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం శిక్షణ, ఫ్యాక్ట్ చెకింగ్ అండ్ మీడియా ఎథిక్స్ కోర్సులు. సోషల్ మీడియా అవగాహన వర్క్‌షాప్‌లు, ఇలా కొత్త తరం పాత్రికేయుల్లో విలువలు, బాధ్యత, నైపుణ్యం నాటుతోంది. టెక్నాలజీతో కూడిన నైతిక జర్నలిజం" – ఇదే వారి మంత్రం.

### సంక్షేమం కోసం సదా కృషి:

జర్నలిస్టుల సంక్షేమం అంటే కేవలం మాట కాదు – ఒక కర్తవ్యం.

### డాక్టర్ బండి సురేంద్రబాబు ఆధ్వర్యంలో, నారా అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టింది:

ఇంటి స్థలాలు, ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ స్థాయిలో పలు విన్నపాలు జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్యా అవకాశాలు – హెల్త్ అండ్ లీగల్ క్యాంపులు, మెడికల్ ఇన్స్యూరెన్స్ అవగాహన కార్యక్రమాలు – జర్నలిస్టుల పై దాడులు అరికట్టడానికి ప్రత్యేక చట్టం కోసం పోరాటం. ప్రతి జర్నలిస్టుకు భద్రత, గౌరవం, సహాయం అందేలా ఈ సంస్థ కృషి చేస్తోంది.

### సామాజిక సేవలో ముందున్న జర్నలిస్టులు:

కరోనా కాలంలో నిత్యవసరాలు, మాస్కులు, శానిటైజర్ల పంపిణీ నుండి వరద బాధితుల సహాయ చర్యల వరకు, నారా సభ్యులు ఎప్పుడూ ముందున్నారు. వేసవిలో చలివేంద్రాలు, పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, హుద్‌హుద్, తితిలీ తుపాన్ల సమయంలో సహాయం – ఇవన్నీ ఈ సంస్థ యొక్క ప్రజాసేవా మనసును ప్రతిబింబిస్తున్నాయి. "జర్నలిజం అంటే ప్రజల సమస్యల్లో భాగమవడం" – నారా దాన్ని కార్యరూపం దాల్చింది. ఒక వ్యక్తి – ఒక దిశ – ఒక ఉద్యమం – పది సంవత్సరాలు జాతీయ స్థాయిలో ప్రయాణం. ఈ అంతా సాధ్యమైనది ఒక్క వ్యక్తి దృఢ సంకల్పం వల్ల – డాక్టర్ బండి సురేంద్రబాబు, సీనియర్ జర్నలిస్టు, సామాజిక సేవా దాత, మరియు "వార్తా ప్రపంచం" చీఫ్ ఎడిటర్. ఆయన ఆర్థికంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ కూడా, నమ్మకం కోల్పోకుండా, "జర్నలిస్టు సమాజానికి ఒక గళం కావాలి" అనే ధ్యేయంతో పది సంవత్సరాలు ఈ సంస్థను నిలబెట్టడం గొప్ప సాధన. జర్నలిస్టు హక్కుల కోసం వెనుకడుగు వేయలేదు. ఆర్థిక, రాజకీయ ఒత్తిళ్ల మధ్యనైనా "పాత్రికేయుడి గళం ఆగకూడదు" అన్న సంకల్పం ఆయనదే. సంస్థలోని వేలాది జర్నలిస్టులు, ఆయనను "హక్కుల యోధుడు" గా గౌరవిస్తున్నారు. "జర్నలిస్టులు రాస్తారు – కానీ వాళ్ల కోసం రాసేవారు ఎవరు? అందుకే నారా ఉంది – జర్నలిస్టుల కోసం, జర్నలిజం కోసం." ఈ మాటలు ప్రతి జర్నలిస్టు మనసులో ఆత్మవిశ్వాసం నింపాయి.

### పది ఏళ్ల ప్రేరణ, భవిష్యత్తు పథం

పది సంవత్సరాల ప్రయాణం వెనుక కేవలం సమయం కాదు – వేలమంది జర్నలిస్టుల ఆశలు, ఆందోళనలు, గౌరవం ఉన్నాయి. ఇప్పటికీ ఆ ధ్యేయం మారలేదు –"జర్నలిస్టుకి గౌరవం, రక్షణ, హక్కులు – ఇవే మా పోరాట పథం."

### 10వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

డాక్టర్ బండి సురేంద్రబాబుకి, మరియు నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ కుటుంబానికి, దేశవ్యాప్తంగా జర్నలిస్టులు, అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు, శ్రేయోభిలాషులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా ఫౌండర్ మరియు నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు మాట్లాడుతూ నేను, నాతోటి నాయకులు అందరం కలిసి మాకు ఉన్న తక్కువ ఒనరలతో, తక్కువ సమయంలో ఎన్నో ఒడిదిగులు ఎదుర్కొని, ఈ రోజు కొన్ని వేల మంది సభ్యులతో దేశం లోనే జర్నలిస్టులకు ఒక ప్రత్యామ్నాయం నేషనల్ యాక్టీవ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (నారా)నే అనుకునేటట్లు చేయడంలో సఫలీకృతం అయ్యాము అని సగౌర్వంగా ప్రకటిస్తున్నామన్నారు... జర్నలిస్టుల మీద జరుగుతున్న దాడులు, జర్నలిస్ట్ కార్పొరేషన్ ఏర్పాటు, జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో, కాలేజీలలో ఉచిత విద్య, అక్రిడిటేషన్ సమస్యలు, జర్నలిస్టుల ఇళ్ల సమస్యలు వంటి అనేక రకాల జర్నలిస్టుల సమస్యలను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రజాప్రతినిధులను, అధికారులు ను కలసి వివరించి సమస్యలు పరిష్కారం అవ్వడంలో మా వంతు పాత్ర మేము నిర్వహించాము... కేంద్ర, రాష్ట్ర, జిల్లా పరిధిలోని నాయకులు, మీ పరిధిలోని జర్నలిస్టుల సమస్యలపై ఉన్నతాధికారులను, ప్రజాప్రతినిధులను కలసి మన జర్నలిస్ట్ సమస్యలను పరిష్కరించే దిశగా కార్యసాధనలో ముందుండి మన అసోసియేషన్‌కి మంచి గుర్తింపు తీసుక వస్తారని ఆశిస్తున్నానన్నాను.
అన్నదమ్ముళ్లగా కలసి మెలసి ఐకమత్యంతో జర్నలిస్టుల సమస్యల సాధన కోసం పోరాడి జర్నలిస్టుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపడానికి సహకరిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటూ లినేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ కుటుంబ సభ్యులందరికీ 10వ వార్షికోత్సవ శుభాకాంక్షలు డాక్టర్ సురేంద్రబాబు తెలియజేశారు...







# ఆళ్లగడ్డను కుదిపేసిన

# ఫైనాన్షియల్ మాఫియా!

## ‘BULLS TRADE’ యాప్ - కోట్లు కొల్లగొట్టిన ‘రాఘవేంద్రా’


### - ఏంటి ఈ దోపిడి.. పోలీసులను, మీడియాను కూడా బెదిరిస్తున్న మోసగాడు!


### - ఇది ఫైనాన్షియల్ మోసం కాదు రాఘవేంద్రా - ఇది ప్రజల విశ్వాసంపై దాడి!



*నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం ఇప్పుడు మరో భారీ ఫైనాన్షియల్ మోసం కేంద్రంగా మారింది. “BULLS TRADE” అనే యాప్ పేరిట నడిచిన ఈ మోసం వెనుక “చిలుకూరి రాఘవేంద్ర” అనే వ్యక్తి ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు. “ఇంటి వద్ద నుంచే వర్క్ ఫ్రమ్ హెూమ్ జాబ్ – నెలకు రూ.40,000 జీతం + ఇన్సెంటివ్” అనే నమ్మకద్రోహ వాగ్దానాలతో ప్రజల కష్టార్జిత డబ్బును వసూలు చేసిన ఈ ముఠా, వందలాది కుటుంబాలను దారిద్ర్యంలోకి నెట్టేసింది. నిరుద్యోగ యువతకు “మొదట జీతం – తర్వాత పెట్టుబడి” అనే మోసపూరిత స్క్రిప్ట్‌తో నమ్మకం కల్పించి, ఒక్కొక్కరికి రూ.3.5 లక్షల వరకు వసూలు చేశారు.*


*ఇది కేవలం ఉద్యోగ మోసం కాదు – ప్రజల విశ్వాసంపై దాడి, ప్రభుత్వ వ్యవస్థలపై ఎగతాళి, మరియు చట్టవ్యవస్థకు సవాలు. రాఘవేంద్ర వెనుక ఉన్న “ఫైనాన్షియల్ నెట్‌వర్క్”, “రాజకీయ మద్దతు”, “అధికార అనుమతులు” అన్నీ పరిశీలనలో ఉన్నప్పటికీ, పోలీసులు ఇంకా మౌనంగా ఉండటం ప్రజల్లో తీవ్ర ఆగ్రహం రేపుతోంది. “BULLS TRADE” యాప్ సర్వర్లు విదేశాల్లో ఉండగా, డబ్బు లావాదేవీలు UPI, Paytm, బ్యాంక్ ట్రాన్స్‌ఫర్‌ల ద్వారా సాగినట్లు సైబర్ సూత్రాలు చెబుతున్నాయి. ఇది ఒక సాధారణ స్కామ్ కాదు – మోసాన్ని వ్యాపారంగా మార్చుకున్న మాఫియాల నూతన యుగం. ప్రజల ప్రశ్న ఒక్కటే: “మా డబ్బు తిరిగి ఎప్పుడు వస్తుంది? న్యాయం ఎప్పుడు జరుగుతుంది?”*













**ఆళ్లగడ్డ(ఎల్లో సింగం ప్రత్యేక ప్రతినిధి)**

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం మళ్లీ ఒక ఫైనాన్షియల్ మాఫియా స్కామ్‌తో కుదిపిపడుతోంది. “చిలుకూరి రాఘవేంద్ర” అనే వ్యక్తి ఆధ్వర్యంలో “BULLS TRADE” పేరిట నడిచిన ఈ దందా, సుమారు 400 మంది సామాన్య ప్రజల నుంచి ఒక్కొక్కరికి రూ.3.5 లక్షల చొప్పున వసూలు చేసి – “వర్క్ ఫ్రమ్ హెూమ్ జాబ్స్”, రూ.40,000 జీతం + ఇన్సెంటివ్” అంటూ నమ్మించి కోట్లు కొల్లగొట్టిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల నిరుద్యోగాన్ని ఆయుధంగా చేసుకొని – “చదువు అవసరం లేదు, ఇంట్లో కూర్చొని జీతం పొందండి” అని చెప్పి – రాఘవేంద్ర అండ్ టీమ్ వందలాది కుటుంబాల జీవనాధారాన్ని నాశనం చేశారు.

### మొదట జీతం.. తర్వాత మోసం - ఒకే స్క్రిప్ట్!

మోసం చతురంగా జరిగింది. మొదట ఒక నెల జీతం ఇచ్చి నమ్మకం పెంచారు. తర్వాత “ఇంకా పెట్టుబడి పెడితే పెద్ద ప్యాకేజ్ వస్తుంది” అంటూ మరింత డబ్బు వసూలు చేశారు. ప్రజలు అప్పులు చేసి, బంగారం అమ్మి, ఇల్లు కుదవ పెట్టి, స్నేహితుల సాయం తీసుకొని రూ.3.5 లక్షలు చెల్లించారు. తర్వాత జీతం ఆగిపోయింది.. యాప్ మాయమైంది. బాధితులు ఇప్పుడు పోలీస్ స్టేషన్‌ల చుట్టూ తిరుగుతున్నారు – కానీ చర్యలు మాత్రం లేవు.

### ఫ్రంట్ ఫేస్ రాఘవేంద్రా - వెనుక బడా మాఫియా?

ప్రాథమిక విచారణ ప్రకారం రాఘవేంద్ర ఫ్రంట్ ఫేస్ మాత్రమే.

వెనుక రాజకీయ లింకులు, ఫైనాన్షియల్ ఏజెంట్లు, కొందరు అధికారుల మద్దతు ఉన్నట్టు అనుమానం వ్యక్తమవుతోంది.

దీఖూూూ TRADE” యాప్ రిజిస్టర్ చేయని కంపెనీకి చెందినదే. సర్వర్లు విదేశాల్లో ఉన్నట్టు సమాచారం.

ట్రాన్సాక్షన్లు UPI, Paytm, GPay, బ్యాంక్ ట్రాన్స్‌ఫర్‌ల ద్వారా జరిగాయి – సైబర్ ట్రైల్ స్పష్టంగా ఉండే అవకాశం ఉంది.

### చట్టపరంగా వర్తించే సెక్షన్‌లు

1. IPC 420 - Cheating & Dishonest Delivery of Property
2. IPC 406 - Criminal Breach of Trust
3. IT Act, Sec.66D - Cheating by Personation via Computer Resource
4. PMLA Act - మనీలాండరింగ్ విచారణ
5. Prize Chits & Money Circulation Act, 1978 - నెట్‌వర్క్ మార్కెటింగ్ ఫ్రాడ్

వీటి ప్రకారం కేసులు నమోదు చేస్తే మాత్రమే బాధితులకు న్యాయం లభిస్తుంది.

### పోలీసుల స్తబ్ధత - ఇంటెలిజెన్స్‌కు సమాచారం ఉన్నా చర్యలు లేవు:

బాధితులు ఫిర్యాదులు చేసినా – ఇప్పటి వరకు పోలీసుల నుంచి స్పందన తక్కువ. ఇంటెలిజెన్స్ శాఖకు సమాచారం ఉన్నా, రాజకీయ ఒత్తిళ్లు కారణంగా చర్యలు ఆలస్యం అవుతున్నట్లు స్థానిక వర్గాలు చెబుతున్నాయి. ఈ స్కామ్ రాష్ట్రవ్యాప్తంగా విస్తరించిన మల్టీ లెవెల్ నెట్‌వర్క్ అని సూత్రప్రాయ సమాచారం.

### దర్యాప్తులో పాల్గొనాల్సిన శాఖలు

CID – రాష్ట్ర స్థాయి సమగ్ర విచారణ

CBI – అంతర్ రాష్ట్ర ఆర్థిక ట్రాన్సాక్షన్లపై దర్యాప్తు

ED – మనీలాండరింగ్ కోణంలో విచారణ

Income Tax Dept – పన్ను ఎగవేత దిశలో పరిశీలన

Cyber Crime Cell – యాప్ సర్వర్, డేటా ట్రాకింగ్

Vigilance Dept – అధికారుల పాత్ర ఉందో లేదో అన్వేషణ

### ప్రజల ఆవేదన - మా సొమ్ము రికవరీ ఎప్పుడు?

మా కష్టపడి సంపాదించిన సొమ్ము ఎక్కడుంది? నేరస్థులను పట్టుకోవడమే కాకుండా, మా డబ్బు తిరిగి రావాలి” అంటూ బాధితులు విస్మయంతో ప్రశ్నిస్తున్నారు. ఇదే జిల్లాలో గతంలో జరిగిన మోసం కేసుల్లో కూడా ప్రజలకు న్యాయం రాలేదు. ఇప్పుడు కూడా అదే దారిలో వెళ్లకూడదని ప్రజల విజ్ఞప్తి.

### మీడియా పై బెదిరింపులు:

రాఘవేంద్రా ఇప్పుడు మీడియాను కూడా బెదిరిస్తున్నాడు. “మీరు ఈ స్కామ్‌ను బయటపెడితే, మీపై తప్పుడు ఆరోపణలు వేస్తాను – కంప్లైంట్ పెడతాను” అని చెబుతూ డబ్బుతో వ్యవస్థను మేనేజ్ చేస్తున్నట్టు సమాచారం. ఇది కేవలం ఫైనాన్షియల్ మోసం మాత్రమే కాదు, ప్రజాస్వామ్య వ్యవస్థపై నేరమైన దాడి.

### ప్రజలకు హెచ్చరిక

ఎవరైనా “ముందుగా డబ్బు కట్టండి – తర్వాత ఉద్యోగం వస్తుంది” అంటే వెంటనే అర్థం చేసుకోవాలి: “అది మోసం!” ప్రభుత్వం గుర్తించిన అధికారిక సంస్థలకే స్పందించాలి. సందేహం వస్తే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 లేదా www.cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయాలి.

### ప్రభుత్వానికి ప్రజల విజ్ఞప్తి

రాఘవేంద్ర వెనుక ఉన్న రాజకీయ మద్దతుదారుల పేర్లు బహిర్గతం చేయాలి. సిట్టింగ్ జడ్జ్ విచారణ కమిటీ ఏర్పాటు చేయాలి. బాధితుల డబ్బు రికవరీకి ప్రత్యేక ఫండ్ ఏర్పాటు చేయాలి. వర్క్ ఫ్రమ్ హెూమ్ స్కామ్‌లపై ప్రజా అవగాహన కార్యక్రమాలు ప్రారంభించాలి.

### “ఎల్లో సింగం” చివరి మాట:

“మోసం అనేది కేవలం డబ్బు పోవడం కాదు – అది కుటుంబం నమ్మకం కోల్పోవడం.” ప్రజల విశ్వాసానికి న్యాయం జరగాలి.. లేకపోతే మాఫియా రాజ్యం కొనసాగుతుంది.

**“ఎల్లో సింగం” ఇన్వెస్టిగేటివ్ స్పెషల్ రిపోర్ట్**
**నంద్యాల జిల్లా ప్రతినిధి – దొర్నిపాడు మండలం**

# పరిశ్రమలు పెట్టండి... అండగా ఉంటాం

- యువతకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పిలుపు
- పెనుకొండ ఎంఎస్ఎంఈ పార్కులో రూ.7కోట్ల మౌలిక సదుపాయల కల్పన
- భూమి పూజ చేసిన మంత్రి సవిత
- పరిశ్రమల ఏర్పాటుకు 21 రోజుల్లోనే అన్ని అనుమతులు
- ఎంఎస్ఎంఈ పార్కులతో పారిశ్రామికీకరణ, యువతకు ఉపాధి
- పరిశ్రమల ఏర్పాటుపై వైసీపీవి చీప్ రాజకీయాలు : మంత్రి సవిత

పెనుకొండ/శ్రీ సత్యసాయి : ఎల్లో సింగం

ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని, యువత తమ సొంతూర్లో చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలని, వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత తెలిపారు. పెనుకొండ మండలం బొక్స%శీ%పల్లి గ్రామం సమీపంలో ఉన్న ఎంఎస్ఎంఈ పార్కులో రూ.7 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రి సవిత శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలోకి తీసుకెళ్లడానికి సీఎం చంద్రబాబు రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. దేశ విదేశాలకు తిరిగి ఏపీలో పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కృషి ఫలితంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు రాష్ట్రానికి తరలొస్తున్నాయన్నారు. ఇందుకు ఉదాహరణ విశాఖలో రూ.లక్షా 33 వేల కోట్లతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు ఒప్పందమేనన్నారు. కేవలం పెద్ద పరిశ్రమల ఏర్పాటుతోనే సరిపెట్టకుండా రాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు సైతం ప్రోత్సాహిస్తున్నారన్నారు.

**రండి...పరిశ్రమలు పెట్టండి...**

యువత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సకాలంలో అనుమతులిస్తోందని మంత్రి సవిత వెల్లడించారు. అన్ని నియోజక వర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తోందన్నారు. పెనుకొండలో 68 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొదటి విడతగా 20 ఎకరాల్లో రోడ్లు, కాలువలు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయల కల్పనకు రూ.7 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు కేవలం 21 రోజుల్లోనే అన్ని రకాల అనుమతులు మంజూరు చేస్తున్నామన్నారు. ఎంఎస్ఎంఈ పార్కులో పెట్టుబడిదారులకు ప్రభుత్వం భూములు కేటాయిస్తుందన్నారు. తమకు కేటాయించిన స్థలాల్లో రెండేళ్లలో పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు యువత ముందుకు రావాలని, ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుతో పారిశ్రామికీకరణతో పాటు యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**వైసీపీవి చీప్ రాజకీయాలు**

అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడుతూ, చేయని మంచిని చేసినట్లు చెప్పుకోడానికి వైసీపీ నాయకులు చీప్ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కియా పరిశ్రమను తీసుకొచ్చింది సీఎం చంద్రబాబు అని, ఈ విషయం ప్రపంచానికి తెలుసని, కాని, వైసీపీ నాయకుల మాత్రం తామే తీసుకొచ్చామని డబ్బా కొట్టుకుంటున్నారని మండిపడ్డారు. విశాఖలో ఏర్పాటు కాబోతున్న గూగుల్ డేటా సెంటర్ ను తామే తీసుకొచ్చినట్లు జగన్, వైసీపీ నాయకులు నిసిగ్గుగా మాట్లాడుతున్నారన్నారు. వారెన్ని అబద్ధాలు ఆడినా, వాస్తవాలు ప్రజలకు, ప్రపంచానికి తెలుసని మంత్రి సవిత తెలిపారు.






## సీఎం సహాయనిది చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి అక్టోబర్ 25:-

శృంగవరపుకోట నియోజకవర్గ శాసన సభ సభ్యురాలు కోళ్ల లలిత కుమారి, ఎల్ కోట మండల కేంద్రంలో గల టిడిపి క్యాంప్ కార్యాలయంలో కొత్తవలస మండలం కొత్తవలస గ్రామం కి చెందిన జుత్తాడ సాగర్ ఇటీవల అనారోగ్యం తో విశాఖపట్నంలో ఓ ప్రైవేటు హాస్పటల్లో వైద్యం పొందుతూ మృతి చెందారు వారి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.1,50,000/-ల చెక్కును వారి తల్లి జుత్తాడ కనకలక్ష్మి కి శనివారం చెక్కును ఎమ్మెల్యే కోళ్ల చేతుల మీదుగా అందించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇది పేదల మేలుకోరే మంచి ప్రభుత్వం అని కష్టకాలంలో ప్రతి ఒక్కరికి అండగా నిలిచే మానవీయ ప్రభుత్వం అని అన్నారు రాష్ట్రంలో ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. పేద, మధ్యతరగతి ప్రజల వైద్యఖర్చుల నిమిత్తం వైద్యానికి అయ్యే ఖర్చుల వలన కుటుంబీకులు అప్పుల బారిన పడకుండా ప్రజలను ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్




కోళ్ల భూపాల్ నాయుడు, మాజీ ఎంపీటీసీ పిన్నింటి రమేష్, యూనిట్ ఇంచార్జ్ గొంప దుర్గా ఉమేష్, సాగర్ కళ్యాణ్ మరియు తదితరులు పాల్గొన్నారు..

## రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కారణంగా ఏజెన్సీలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

### రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్

రంపచోడవరం అక్టోబర్ 25 (ఎల్లో సింగం ప్రతినిధి):

శనివారం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిన కారణంగా రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అందుకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ తుపాను కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశమునందున వాగులు వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున వాగులు మారుమూల గ్రామాలకు చెందిన ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో వాగులు తగ్గేవరకు వాగులు దాటవద్దని ఆయన అన్నారు. ఈ భారీ వర్షాలు కారణంగా పర్యాటక ప్రాంతాలు వర్షాలు తగ్గేవరకు మైదాన ప్రాంతాల నుండి వచ్చే పర్యటకులు పర్యటక ప్రాంతాలకు రావద్దని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు.



ఐటీడీఏ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా ఎక్కడైనా వరదల్లో బాధపడుతున్న వారు కంట్రోల్ రూమ్ నెంబర్ 08864242114కు సంప్రదించవచ్చని ఆయన అన్నారు.

## మహిళా ఐక్య వేదిక నుండి ఈడిగ భారతమ్మ ను తొలగింపు



కర్నూలు ఎల్లో సింగం

కర్నూలు నందలి స్థానిక బి క్యాంపులో గల ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి జిల్లాల కార్యవర్గ సమావేశాన్ని మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ మహిళా ఐక్య వేదిక లో రాయలసీమ డివిజన్ అధ్యక్షురాలుగా ఉన్న ఈడిగ భారతమ్మ ను మహిళా ఐక్య వేదిక నుండి తొలగించారని ఆమె అన్నారు. మహిళ ఐక్య వేదిక ప్రతిష్టను దిగజార్చే విధంగా ఎవరు ప్రవర్తించిన అలాంటి వారిని మహిళా ఐక్య వేదిక ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆమె అన్నారు. మహిళా ఐక్య వేదిక విధి విధానాలు ఉల్లంఘించి బాధిత మహిళలకు అండగా నిలబడకుండా స్వార్థ ప్రయోజనాల కోసం మహిళలను ఇబ్బందులకు గురి చేస్తే మహిళా ఐక్య వేదిక చూస్తూ ఊరుకోదని ఆమె అన్నారు. మహిళా ఐక్య వేదిక సభ్యులు అందరూ కూడా క్రమశిక్షణతో సంఘం యొక్క విధివిధానాలతో పనిచేయాలని ఆమె అన్నారు. అలా కాకుండా సంఘానికి ద్రోహం చేయాలనే వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. అలాగే ప్రతి సంవత్సరం జరిగే బహుజన వన భోజనాల కార్యక్రమం నవంబర్ 9 వ తేదీన ఉంటుందని దానికి మహిళా ఐక్య వేదిక సభ్యులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈరమ్మ , ఎలీశమ్మ , హుస్సేన్ బీ, ఆకుతోట పద్మావతి, దస్తగిరమ్మ, ఖాసింబీ, షేకున్ బీ , రేవతి, కొమ్ము పెద్దక్క , రంగమ్మ , మరియమ్మ , లక్ష్మేశ్వరి, కన్యాకుమారి, ఖాజాబీ, అమీనాబీ, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 9న కాకినాడలో శెట్టిబలిజల కార్తీక వన సమారాధన

**-జాతి సమైక్యత కోసం వన సమారాధనలు**
**-దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాలు కొనసాగిస్తాం**
**-వన సమారాధన పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి సుభాష్**





కాకినాడ, ఎల్లో సింగం

జాతి సమైక్యత కోసం వన సమారాధనలు దోహదపడతాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం కాకినాడ సుబ్బయ్య హోటల్ సమీపంలో ఉన్న శెట్టిబలిజల కమ్యూనిటీ హాల్లో జిల్లా అధ్యక్షుడు చొల్లంగి వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి సుభాష్ పాల్గొని మాట్లాడారు. ఇతర జాతులను గౌరవిస్తూనే.. శెట్టిబలిజల అభ్యున్నతి కోసం సంఘీయులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. శెట్టిబలిజలంతా ఏడాదికి ఒకసారి ఆత్మీయ సమ్మేళనం పేరుతో కుటుంబ సమేతంగా సమావేశమై కష్టసుఖాలు పాలు పంచుకోవడం ఆనవాయితీగా వస్తుంది అన్నారు. శెట్టిబలిజ జాతిపిత కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం జిల్లాస్థాయి శెట్టిబలిజల సన్నాహక కమిటీ సెప్టెంబర్ 9న మెక్లరిన్ హైస్కూల్లో కార్తీక వన సమారాధన ఆత్మీయ సమ్మేళనం జరపాలని నిర్ణయించారు. ఈ వన సమారాధనకు పార్టీలకు అతీతంగా శెట్టి బలిజలంతా హాజరుకావాలని పిలుపునిచ్చారు. శెట్టి బజ్జీల సంఘం జిల్లా అధ్యక్షుడు చొల్లంగి వేణుగోపాల్ మాట్లాడుతూ సెప్టెంబర్ 9న కాకినాడలోను, నవంబర్ 16న అమలాపురంలోనూ జలిగే శెట్టి బలిజల వన సమారాధనకు భారీ ఎత్తున తరలి వచ్చి కుల ఐక్యతను చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కుడిపూడి చిట్టిబాబు, సివిల్ సప్లైస్ డైరెక్టర్ కడలి ఈశ్వరి, శెట్టిబలిజల సంఘ జిల్లా ఉపాధ్యక్షులు నురుకుర్తి వెంకటేశ్వరరావు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, పింకే శ్రీనివాస బాబా,గుత్తుల శ్రీనివాస్, వాసంశెట్టి రాజేశ్వరరావు, వాసంశెట్టి ఆంజనేయులు, రెడ్డి పల్లం రాజు, పాలిక చిరంజీవి, పితాని వెంకటేశ్వరరావు, రాయుడు దుర్గ, కడలి లక్ష్మి, నక్షత్ర తదితరులు పాల్గొన్నారు. తొలుత దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం మంత్రి సుభాష్, శెట్టిబలిజ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు లను ఘనంగా సన్మానించారు.

# రానున్న మూడు రోజులు కీలకం... జాగ్రత్తలు పాటించండి

**- వర్షాల నేపథ్యంలో పలు సూచనలు చేసిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రిపొంగూరు నారాయణ**
**- మంత్రి ఆదేశాల మేరకు బోడిగాడితోట సమీప ప్రాంతాల నివాసాలను పరిశీలించిన టిడిపి శ్రేణులు**
**- బోడిగాడితోట ప్రాంతంలో నీట మునిగిన నివాసాల వారిని పునరావాస కేంద్రాలకు తరలింపు**
**- భోజన ఏర్పాట్లతోపాటు సహాయక చర్యలు చేపట్టిన మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, టిడిపి శ్రేణులు**
**- ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలంటూ అధికారులను, టిడిపి శ్రేణులను ఆదేశించిన మంత్రి నారాయణ**

రానున్న మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే సోమశిల ప్రాజెక్టు నుంచి భారీగా వరద నీరు రానున్న క్రమంలో నదీ పరివాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ గారు తెలియజేశారు. మంత్రి నారాయణ ఆదేశాల మేరకు శనివారం నెల్లూరులోని బోడిగాడితోట సమీపంలో ఉన్న నివాసాలను టిడిపి శ్రేణులు పరిశీలించారు. ఆ ప్రాంతంలో పలు నివాసాల్లోకి పెన్నా నది వరద నీరు వచ్చి ఉండడం గమనించి వారు మంత్రికి తెలియజేశారు. వెంటనే నివాసాల్లోకి నీరు వచ్చిన వారిని ఖాళీ చేయించి పునరావాస కేంద్రానికి టిడిపి శ్రేణులు తరలించారు. పునరావాస కేంద్రం లో బస ఉంటున్న వారిని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ పరామర్శించారు. మంత్రి ఆదేశాల మేరకు బాధితులు ఉండేందుకు వసతులు ఏర్పాటు చేయడంతో పాటు



భోజన సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ టెలి కాన్ఫరెన్స్ లో టిడిపి శ్రేణులతో అధికారులతో మాట్లాడారు. వర్షాల నేపథ్యంలో రానున్న మూడు రోజులు కీలకమని, భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో తగిన జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా సోమశిల జలాశయం నుంచి వరద వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో నదీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించేలా అధికారులు చర్యలు చేపట్టాలంటూ ఆదేశించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు బేరీజ్ వేసుకుంటూ ప్రజలకి ఎక్కడ ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలంటూ మంత్రి నారాయణ అటు అధికారులకు, ఇటు టిడిపి శ్రేణులకు సూచించారు.

# పెన్నానది పొర్లు కట్టలు నిర్మాణాన్ని వేగవంతం చేయండి

**- వర్షంలో తడుస్తూనే పెన్నానది కరకట్టల పరిశీలన.**
**- పొర్లు కట్టల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించండి.**
**- పొర్లుకట్టలకు గండ్లు పడి ఊళ్లకు ఊళ్లే నీట మునిగిన గతం పునరావృత్తం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే..**
**- తుఫాను హెచ్చరికల నేపథ్యంలో అధికారులు ప్రజలకు అందుబాటులో వుండాలి.**
**- మత్స్యకార సోదరులు వేట విరామం పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి.**
**- వరద ప్రభావిత ప్రాంతాల పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**

ఇందుకూరు ఎల్లో సింగం

తుఫాను హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అందుబాటులో వుంటూ తీర ప్రాంత లోతట్టు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. సోమశిల జలాశయం నుంచి పెన్నానది లోనికి దాదాపు 1 లక్ష క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్న సందర్భంగా ఆమె ఇందుకూరు పేట మండలం నిడిముసలి గ్రామం వద్ద పెన్నానది పొర్లుకట్ట పటిష్టతను పరిశీలించారు. వర్షం పడుతున్నా లెక్క చేయకుండా గ్రామస్థులతో కలిసి కాలినడకన పెన్నా పొర్లుకట్ట వద్దకు చేరుకున్నారు. 2021 లో పొర్లు కట్టకు గండి పడి నిడుముసలి, కుడితి పాళెం, గంగపట్నం, రాముడు పాళెం, ముదివర్తి పాళెం గ్రామాలు జల దిగ్బంధనంలో చిక్కుకొని ప్రజలు అష్ట కష్టాలు పడ్డ సంఘటనలను స్థానికులు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని పెన్నా కరకట్టల తాత్కాలిక మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసేలా జిల్లా అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు నాయుడు గారికి ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. రానున్న భారీ వర్షాలు, ఎగువనున్న సోమశిల నుంచి పెన్నానదికి వచ్చే వరద ప్రవాహాన్ని దృష్టిలో వుంచుకొని పొర్లు కట్టలు నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. తాత్కాలిక మరమత్తులే కదా అని నాసిరకంగా పనులు చేస్తే సహించేది లేదన్నారు. వాతావరణ శాఖ తుఫాను హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా వుండి



వీలైనంతవరకు ఆస్థి, ప్రాణ నష్టాలు తగ్గించే ప్రయత్నం చేయాలని కోరారు. మత్స్యకార సోదరులు చేపల వేటకు తాత్కాలిక విరామం పాటించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు సూచించారు. అధికారులు పరస్పర సమన్వయంతో ప్రజలను విపత్తు నుంచి రక్షణ కల్పించే చర్యలు తీసుకోవాలని కోరారు. తుఫాను షెల్టర్ల వద్ద జనరేటర్, తాగునీరు తదితర ముందస్తు ఏర్పాటు చేయడంతో పాటు రోడ్లు వరద కోతకు గురయ్యే ప్రమాదముందని ట్రాక్టర్లు జెసిబి లాంటి వాహనాలను అందుబాటులో వుంచు కోవలసిందిగా అధికారులకు ఆదేశించారు. స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు అధికారులకు సహకరించి సహాయక చర్యలలో పాల్గొనవలసిందిగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి ఇఇ విజయభాస్కర్ రెడ్డి, తహసీల్దార్ గోపికృష్ణ, ఎంపీడీఓ నాగేంద్ర బాబు, పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, ఇందుకూరు పేట టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, రావెళ్ల వీరేంద్రనాయుడు, చెంచు కిషోర్ యాదవ్, స్థానిక నాయకులు దేవిరెడ్డి రవీంద్రారెడ్డి, మధురెడ్డి, నాగరాజు, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బాలక్రిష్ణపై జగన్ స్థాయి మరచి మాట్లాడారు

**-జగన్ కు టీడీపీ, బాలక్రిష్ణ అభిమానులు తగిన బుద్ధి చెబుతారు**
**-వచ్చే ఎన్నికల్లో నీకు ఆ 11సీట్లు కూడా ఉండవు.. ఎమ్మెల్యే దగ్గుపాటి**
**-27మందికి రూ.19లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**
**-అనంతపురంకి ఫార్మా హబ్ ను తీసుకురాబోతున్నామన్న ఎమ్మెల్యే**

అనంతపురం ఎల్లో సింగం

హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పై జగన్ రెడ్డి తన స్థాయి మరిచి మాట్లాడారని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 19వ విడుతలో భాగంగా మొత్తం 27మందికి 19 లక్షల రూపాయల చెక్కులు అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురంపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకమైన అభిమానమని.. అందుకే ఇప్పటివరకు 4కోట్ల రూపాయల సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం చేసినట్లు చెప్పారు. ఎన్టీఆర్ వైద్య సేవలు అందని వారికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జిల్లాకు రెండు లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వస్తున్నాయన్నారు. దీని ద్వారా రెండు లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. సోలార్, విండ్, డిఫెన్స్, ఆటోమొబైల్ రంగాల్లో పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయన్నారు. అనంతపురంకి ప్రత్యేకంగా ఫార్మా హబ్ ఏర్పాటు చేయాలని కోరామని.. త్వరలోనే అనంతపురంకు ఫార్మా హబ్ రాబోతుందని చెప్పారు. గతంలో హైదరాబాదులోనే అభివృద్ధి కేంద్రీకృతం అయిందన్న అభిప్రాయం ఉందని.. అందుకే ఇప్పుడు ప్రతి జిల్లాలోనూ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ రావడం ఒక గొప్ప పరిణామమని.. దీని ద్వారా 87 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు వస్తున్నాయన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని ఇందులో భాగంగానే మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలో, ముఖ్యమంత్రి చంద్రబాబు దుబాయ్ లో పర్యటిస్తున్నారన్నారు. అక్కడ ఎంతోమంది పారిశ్రామికవేత్తలను, యూనివర్సిటీల ప్రతినిధులను కలుస్తున్నారన్నారు. గత వైసిపి



ప్రభుత్వం లో ఏ రోజు ఒక్క ఎకరానికి కూడా డ్రిప్ ఇచ్చిన పాపాన పోలేదని... ఏడాదిలోని లక్ష ఎకరాలకు డ్రిప్ ఇచ్చామన్నారు. ఉరవకొండలో కమ్యూనిటీ డ్రిప్ ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. హంద్రీనీవా కాల్వ సామర్థ్యాన్ని 1800 నుంచి 3800 క్యూసెక్కులకు పెంచుతున్నట్లు చెప్పారు. త్వరలోనే డంపింగ్ యార్డ్ లో చెత్తను పూర్తిస్థాయిలో క్లియర్ చేస్తామన్నారు. వర్షం వల్ల కాలనీల్లోకి పెద్ద ఎత్తున నీరు వస్తోందని.. దీనికి శాశ్వత పరిష్కారం చూపించబోతున్నట్లు చెప్పారు. డ్రైనేజీలు కూడా పూర్తిస్థాయిలో నిర్మిస్తామన్నారు. జగన్ రెడ్డి 11 లక్షల కోట్ల రూపాయల అప్పులు పెట్టిపోవడం వల్ల కొన్ని చోట్ల అభివృద్ధి పనులకు ఆలస్యమవుతోందన్నారు. అసెంబ్లీలో బాలకృష్ణ మాట్లాడిన మాటల్లో ఏం తప్పు ఉందని దగ్గుపాటి నిలదీశారు. జగన్ రెడ్డి ఒక మాజీ ముఖ్యమంత్రి అన్న కనీస స్పృహ లేకుండా ఆయన పై వ్యాఖ్యలు చేశారన్నారు. ప్రజలు ఇప్పటికే 11 సీట్లకు పరిమితం చేశారని.. రానున్న రోజుల్లో అవి కూడా ఉండవన్నారు.

# 2వారాల్లో టిడ్కో ఇళ్ల పనులు పునఃప్రారంభం కావాలి

**-మార్చి చివరి నాటికి వీలైనన్ని ఇళ్లు సిద్ధం చేయాలి**
**-అధికారులకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశం**
**-డిడ్కో, హౌసింగ్, మున్సిపల్, పబ్లిక్ హెల్త్ విభాగాల అధికారులతో సమావేశం**
**-అమృత్ 2.0 స్కీం కింద చేపట్టాల్సిన పనులపై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశం**

అనంతపురం ఎల్లో సింగం





2వారాల్లోపు అనంతపురం నగర శివారులోని చిన్మయనగర్ వద్ద టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులు పునఃప్రారంభం కావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. అనంతపురంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు హౌసింగ్, డిడ్కో, మున్సిపల్, పబ్లిక్ హెల్త్ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇటీవల టిడ్కో ఇళ్లను పరిశీలించిన అక్కడున్న పరిస్థితుల గురించి అధికారులతో చర్చించారు. ఇప్పటికే 34 బ్లాక్స్ లో పూర్తి స్థాయిలో నిర్మాణాలు జరిగినట్టు చెప్పారు. కాంట్రాక్టర్లు ఇంకా పనులు ప్రారంభించడం ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ఆరా తీశారు. వచ్చే రెండు వారాల్లోపు కచ్చితంగా పనులు ప్రారంభం కావాలన్నారు. మార్చి చివరి నాటికి వీలైనన్ని ఎక్కువ ఇళ్లు పూర్తి కావాలన్నారు. ఇప్పటికే లబ్ధిదారులు చాలా నష్టపోయారని.. ఇంకా ఆలస్యం సరికాదన్నారు. సబ్ స్టేషన్ లు, ఎలక్ట్రికల్ పోల్స్, ట్రాన్స్ ఫార్మర్లు సిద్ధం చేయాలన్నారు. అదే సమయంలో సీసీ రోడ్స్, డ్రైనేజీలు ఇతర మౌళిక సదుపాయాలపై దృష్టి సారించాలన్నారు. మరోవైపు అమృత్ 2.0 స్కీం కింద నగరంలో చేపట్టాల్సిన పనులపై సమీక్ష చేశారు. నీటి సరఫరా, డ్రైనేజీ ఇతర పనుల గురించి చర్చించారు. కాలనీల్లో ఎక్కడా నీటి సమస్యలు లేకుండా చూడాలని.. ఈ పథకం కింద నిధులు వస్తున్న నేపథ్యంలో పనులపై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు...

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చంద్రబాబు పేదలకు ప్రాణభిక్ష పెడుతున్నారు

**- పేద ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.**
**- 86 మందికి సిఎంఆర్ఎఫ్ ద్వారా 1 కోటి 10 లక్షల విలువైన చెక్కులు పంపిణి.**
**- కోవూరు నియోజకవర్గంలో 17 నెలలలో 473 మంది అనారోగ్య పీడితులకు 5 కోట్ల 53 లక్షల ఆర్థిక సహాయం.**
**- నెల్లూరు పార్లమెంట్ పరిధిలో 44 మందికి 1 కోటి 10 లక్షలు అందించాం.**
**- ముఖ్యమంత్రి సహాయనిధి అనేది కూటమి ప్రభుత్వం పేదలకు అందిస్తున్న వరం.**
**- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**

నెల్లూరు ఎల్లో సింగం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని పేద ప్రజల బాధలు అర్థం చేసుకున్న మానవతావాదిగా అభివర్ణించారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని ఆమె నివాసంలో కోవూరు నియోజకవర్గం మరియు నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఆనారోగ్య పీడితులకు ఆమె ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు 18 విడత ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి కార్యక్రమంలో భాగంగా కోవూరు నియోజకవర్గ పరిధిలోని 86 మందికి 1 కోటి 10 లక్షల విలువైన చెక్కులు అందించారు. నెల్లూరు పార్లమెంట్ పరిధికి చెందిన మరో నలుగురికి 14 లక్షల 33 వేల చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 17 నెలల వ్యవధిలో కోవూరు నియోజకవర్గంలో 473 మంది అనారోగ్య పీడితులకు సిఎంఆర్ఎఫ్ ద్వారా 5 కోట్ల 53 లక్షల ఆర్థిక సహాయం అందచేసినట్టు తెలిపారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ద్వారా నెల్లూరు పార్లమెంట్ పరిధిలో 44 మందికి 1 కోటి 10 లక్షల సిఎంఆర్ఎఫ్ అందించామన్నారు. ఆసుపత్రి బిల్లులు చూసి భయపడి ఇక తమకు దిక్కెవరిని కుములి పోతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆశాజ్యోతిగా నిలిచిందన్నారు. అనారోగ్యం పాలై ఆర్థికంగా చితికిపోయిన లక్షలాది కుటుంబాలకు సిఎం చంద్రబాబు నాయుడు గారు పెద్ద దిక్కుగా ఆదుకుంటున్నారన్నారు. గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు, క్యాన్సర్ వంటి తీవ్రమైన రోగాలతో బాధపడుతున్న ఎంతో మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందించి, వారి ప్రాణాలను కాపాడుతున్న ముఖ్యమంత్రి కోవూరు ప్రజానీకం తరుపున ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి అనేది కూటమి ప్రభుత్వం పేదలకు అందిస్తున్న వరంగా పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మారనుందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోవూరు, ఇందుకూరుపేట, విడవలూరు, కొడవలూరు, బుచ్చిరెడ్డి పాళెం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, మాజీ మండల అధ్యక్షులు, మండల సమన్వయకర్తలతో పాటు యూనిట్, క్లస్టర్ ఇంచార్జిలు మరియు తెలుగుదేశం సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# 'పార్శిల్ కౌంటర్' బాధితులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర

- ఆర్థిక సాయం అందించాలని రవాణా శాఖామంత్రి, ఆర్టీసీ ఎండీకి వినతి
- గంటల వ్యవధిలోనే రూ.9.75 లక్షలు విడుదల చేసిన ప్రభుత్వం

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- పార్వతీపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పార్శిల్ కౌంటర్ వద్ద ఈనెల 19న దీపావళి సామగ్రి పేలుడు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో గాయపడి, వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అండగా నిలిచారు. శుక్రవారం విజయవాడ చేరుకొని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ను కలిశారు. బాధితులంతా పేదలని.. మానవతా దృక్పథంతో సత్వర సాయం అందించి, న్యాయం చేయాలని కోరారు. అలాగే రాష్ట్ర రవాణా శాఖామంత్రి ఎం.రామ్ ప్రసాద్ రెడ్డి కి ఫోన్ ద్వారా సమాచారం అందించి, పరిస్థితిని వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన రవాణా శాఖ అధికారులు.. గంటల వ్యవధిలోనే రూ.9.75 లక్షలను సత్వర సాయంగా విడుదల చేశారు. దీనికి సంబంధించి ఎమ్మెల్యే కార్యాలయానికి దీనికి సంబంధించి ఎమ్మెల్యే కార్యాలయానికి సమాచారం అందజేశారు. దీనిపై స్పందించిన బోనెల.. మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి, ఎండీ ద్వారకా తిరుమలరావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బాధితులకు న్యాయం చేస్తామని, కూటమి ప్రభుత్వంలో ప్రతి పేదవాడికీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇందులో...

- విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న ఎస్.రవి (డ్రైవర్ ) కి - రూ.50 వేలు
- కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న రెడ్డి రమేష్ (హమాలీ) - రూ.5 లక్షలు
- విజయనగరం క్వీన్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కె రమేష్ (టాటా మ్యాజిక్) - 4 లక్షలు
- పార్వతీపురం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బి. సుందరరావు (రిక్షా కార్మికుడు) - రూ.25 వేలు మంజూరయ్యాయి.



# చిట్వేల్ మండలంలో 1.20 కోట్ల రోడ్డు పనులకు శ్రీకారం

- అభివృద్ధి దిశగా మరో అడుగు: కొత్త తారు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ
- ముక్కా రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పర్యవేక్షణ

చిట్వేల్, అక్టోబరు 25: ఎల్లో సింగం ప్రతినిధి రైల్వే కోడూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనుల వేగాన్ని పెంచుతూ, రూ. 1.20 కోట్లు వ్యయంతో నిర్మించనున్న నూతన తారు రహదారి పనులకు శనివారం ఘనంగా శ్రీకారం చుట్టారు. పెద్దూరు గ్రామం అరవనం నుంచి నాగిరిపాడు మీదుగా జట్టువారిపల్లి గ్రామం వరకు ఈ రోడ్డు నిర్మాణం జరగనుంది.రైల్వే కోడూరు నియోజకవర్గం తెదేపా ఇంఛార్జి మరియు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) ఛైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ప్రభుత్వ విప్ మరియు స్థానిక శాసనసభ్యులు అరవ శ్రీధర్ ఈ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**-అభివృద్ధి అంటే ఆచరణే**

ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ, ప్రతి గ్రామానికి రోడ్డు సదుపాయం చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయాలు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ, ఈ తారు రోడ్డు నిర్మాణం వల్ల కోడూరు, చిట్వేల్ రోడ్‌కు అనుసంధానం సులభతరం అవుతుందని, స్థానిక ప్రజల రాకపోకలు ఈ తారు రోడ్డు నిర్మాణం వల్ల కోడూరు, చిట్వేల్ రోడ్‌కు అనుసంధానం సులభతరం అవుతుందని, స్థానిక ప్రజల రాకపోకలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. "అభివృద్ధి అంటే మాటల్లో కాదు, పనుల్లో చూపిస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. ప్రజల సౌకర్యం కోసం ప్రతి ప్రాజెక్టును పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే పెద్దూరు, నాగిరిపాడు, జట్టువారిపల్లి గ్రామాల ప్రజలకు జట్టువారిపల్లి గ్రామాల ప్రజలకు చిట్వేల్-కోడూరు రహదారి సులభంగా చేరుకోవడం వల్ల అభివృద్ధి అవకాశాలు మరింతగా పెరుగుతాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.






# ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి ఎంపీడీవో శ్రీనివాసులు

- -విద్యార్థులకు 'అపార్ ఐడీ' కోసం ఆధార్ కీలకం: అధికారుల వెల్లడి
- -చిట్వేల్ జెడ్పీహెచ్ఎస్‌లో ఆధార్ అప్‌డేట్ సెంటర్ తనిఖీ

చిట్వేల్, అక్టోబరు 25: ఎల్లో సింగం ప్రతినిధి ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులందరికీ ఆధార్ కార్డులు తప్పనిసరిగా ఉండాలని, లేనివారు వెంటనే అప్‌డేట్ చేయించుకోవాలని చిట్వేల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కె.శ్రీనివాసులు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చిట్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) నందు ఏర్పాటు చేసిన ఆధార్ అప్‌డేట్ సేవా కేంద్రాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు.

**-అపార్ ఐడీ' కోసం ఆధార్ కీలకం:**

ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ.. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని ఆధార్ లేని విద్యార్థులందరూ కార్డులు పొందేలా చూడాలని సూచించారు. ప్రతి విద్యార్థికి %ూూూూూ= ×ణ% అవసరమని, ఆధార్ కార్డు ఉంటేనే ఈ ఐడీని జనరేట్ చేయవచ్చని స్పష్టం చేశారు. ఆధార్ కార్డులో పేరు, వేలిముద్ర (ఫింగర్ ప్రింట్), కనుపాప (ఐరిష్), ఫోన్ నంబర్ లింక్ వంటి వాటిని అప్‌డేట్ చేసుకునే అవకాశం ఈ కేంద్రంలో ఉందని తెలిపారు.

**-పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విజ్ఞప్తి:**



జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు మాట్లాడుతూ.. చిట్వేల్ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎంలు) ఈ అవకాశాన్ని వినియోగించుకుని, విద్యార్థులందరికీ 100 శాతం ఆధార్ కార్డులులిలి అందేలా చూడాలని కోరారు. ఆధార్ సేవల అప్‌డేట్ కోసం వచ్చేవారికి సూచనలు, సలహాలు ఇచ్చేందుకు పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు రాజశేఖర్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

**-సోమవారం కూడా సేవలు:**

మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ.. ఏ ఒక్క విద్యార్థికీ ఆధార్ కార్డు లేదు అనే సమస్య రాకూడదని అన్నారు. ఆధార్ అప్‌డేట్ సేవలు సోమవారం కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. మరిన్ని వివరాల కోసం సంబంధిత అధికారులను సంప్రదించాలని కోరారు.

# చిట్వేల్‌లో దేవనందన్ పుట్టినరోజు వేడుకలు

**-పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాదాసు నరసింహ కుమారుడికి ఆశీస్సులు**

చిట్వేల్ అక్టోబరు 25: ఎల్లో సింగం ప్రతినిధి చిట్వేల్ పట్టణంలో శనివారం మాదాసు నరసింహ కుమారుడు దేవనందన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మాదాసు నరసింహ ఆహ్వానం మేరకు విచ్చేసిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ దేవనందన్‌ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమికి చెందిన పలువురు నాయకులు కూడా పాల్గొని బాలుడిని దీవించారు.



## ఏఐటియుసి మాజీ నేత కోడూరి బాబురావుకి ఘన నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం కొత్తగూడెం :చుంచుపల్లి మండలంలోని 3 ఇంక్లైన్ గ్రామపంచాయతీ నివాసి బేరియం కెమికల్స్ ఫ్యాక్టరీ ఏఐటియుసి మాజీ నేత కోడూరి బాబురావు గుండెపోటుతో వారి స్వగృహంలో మరణించారు, వారి మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ ఏఐటియుసి అగ్ర నాయకులు యూనియన్ కొమరయ్య, కూనంనేని సాంబశివరావు, బరిగెల సాయిలు, బేరియం కెమికల్స్ ఫ్యాక్టరీ ఏఐటీయూసీ మాజీ కార్యదర్శి సారయ్య నాయకత్వంలో బాబురావు కార్మిక నాయకుడిగా అనేక ఉద్యమాలలో పాల్గొని హక్కులు సాధించడం జరిగిందని అన్నారు. బాబురావు సతీమణి కోడూరి బుచ్చమ్మ, కుమారులు కోడూరి రమేష్, సురేష్, శ్రీనివాస్, మరియు వారి కార్మిక నాయకుడిగా అనేక ఉద్యమాలలో పాల్గొని హక్కులు సాధించడం జరిగిందని అన్నారు. బాబురావు సతీమణి కోడూరి బుచ్చమ్మ, కుమారులు కోడూరి రమేష్, సురేష్, శ్రీనివాస్, మరియు వారి కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి తెలిపి పార్టీ అండగా ఉంటుందని ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు,సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యవర్గ సభ్యుడు బరిగెల భూపేష్, సిపిఐ నాయకులు కుమారి కృష్ణ ,ఎడ్ల రమేష్,బట్టు నరేష్, కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ, పి.కృష్ణ, జి.భరత్, ఎన్.సునీల్, ఎన్.వెంకన్న, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ పి ఎస్ పి బెటాలియన్ వద్ద హ్యూమన్ కేర్ ఫౌండేషన్ ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన





రాజాం ఎల్లో సింగం

.విజయనగరం జిల్లా లోని చింతలవలస లోగల 5వ ఏపీఎస్పీ బెటాలియన్ వద్ద గల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో హైదరాబాద్ కు చెందిన హ్యూమన్ కేర్ ఫౌండేషన్ శనివారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించింది. అనుభవజులైన వైద్య సిబ్బంది సహకారం తో, శ్రీ వెంకటేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షులు పోలీస్ అధికారి గంగు. శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యుల సహకారంతో జరిగిన ఈ శిబిరంలో టోటల్ బాడీ చెక్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్చకులు పొందూరు వేణుగోపాలకృష్ణమాచర్యులు రిబ్బన్ కట్ చేసి మెడికల్ క్యాంపు ను ప్రారంభించారు. ఈ సందర్భంలో వేణుగోపాల కృష్ణమాచార్యులు మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఎటువంటి బ్లడ్ శాంపిలు తియ్యకుండ నాడీ యంత్రము ద్వారా బాడీ స్కానింగ్ టెస్ట్ లు చేసి రిపోర్ట్స్ ను అందించడమే కాకుండా ప్రతి ఒక్కరికి ఆ రిపోర్ట్స్ ను బట్టి కౌన్సిలింగ్ ఇచ్చి నివారణ ఉపాయాలు చెప్పడం అనేది చాలా గర్వించదగ్గ విషయమని హ్యూమన్ కేర్ ఫౌండేషన్ సేవలను కొనియాడారు. ప్రతి ఇంటిలో దొరికే జిలకర్ర, వాము, మెంతులు పసుపు, ఆవాలు, వెల్లుల్లి కలబంద తమలపాకు వంటి దినుసులు ద్వారా మెడిసిన్ తయారు చేసుకొని షుగర్,బీపీ, గ్యాస్టిక్, వంటి మానవ శరీరంలో గల రూగ్మతల ను తగ్గించవచ్చు అన్నారు. ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ వై.యస్ చిన్నారావు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పులకు నేడు ప్రతివారు అధిక ఎరువులు పురుగుల మందులు వాడడం వల్ల తీవ్ర అనారోగ్యాలు వస్తున్నాయని స్పష్టం చేశారు. ఈ రోగాలన నివారించడానికి ప్రాచీన ఆయుర్వేదం వస్తువులు మన ఇంట్లోనే దొరుకుతున్నాయని వివరించారు. ఈ ఆయుర్వేద మందుల వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్టులు ఉండవని డాక్టర్ వైఎస్ చిన్నారావు స్పష్టం చేశారు. డాక్టర్ వెంకటేశ్వరరావు డాక్టర్ గంగరాజులు మాట్లాడుతూ శరీరంలోని అనేక రోగాలకు లోపాలను తగ్గించడానికి ఆయుర్వేదం ఎంతో మేలుకరమన్నారు. శరీరంలో వచ్చే రాగాలను తెలుసుకొని నివారించడానికి వైద్యుల సలహాలుసూచనలు ఎంతో అమూల్యమైనవి వారు వివరించార. నాడీ వైద్యాన్ని అలవర్చుకోవాలని వారు సూచించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్లు అందించిన చేసిన సేవలను ప్రజలు కొనియాడారు. ఈ శిబిరంలో 300 మంది కి ఉచితంగా ఉచితంగా వైద్య చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షులు,పోలీసు అధికారి గంగు.శ్రీనివాసరావు, ఆలయ కమిటీ నిర్వాహకులు, చింతలవలస 5 వ ఏపీఎస్పీ బెటాలియన్ పోలీస్ సిబ్బంది ,నిర్వాహకులు, వైద్యులు, వైద్య సిబ్బంది, ప్రజల అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# ఎస్.ఎన్.పి.సి. సెక్యూరిటీ ఆఫీసర్ ని కలిసిన ఎండి రజాక్

## సెక్యూరిటీ సంబంధించిన సమస్యలపై చర్చ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం .శనివారం రోజున కొత్తగూడెం ఏరియాలోని ఎస్.అండ్.పి.సి,నందు ఐఎన్టిటీయుసి పిట్ కార్యదర్శి ఈ. మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, సెక్యూరిటీ ఆఫీసర్ వి.అభిలాష్ ను ఎస్ అండ్.పి.సి, ఆఫీస్ నందు కలసి కొత్తగూడెం ఏరియాలో ఉన్నా సెక్యూరిటీకి సంబంధించిన సమస్యలపై వారితో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది, వారు స్పందిస్తూ త్వరలో పరిష్కారం అయ్యేవిదంగా చూస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వరరావు, యాక్టింగ్ జూనియర్ ఇన్స్పెక్టర్ జయరాజ్.హనుక్ రాజ్, జనార్ధన, యం.సీతారాం, రమేష్, బాలాజీ, త్రిపాటి, సురేష్, సుధాకర్ రెడ్డి, జక్కుల సత్యనారాయణ, సంజయ్, సెక్యూరిటీ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారులి

# పాల్వంచ కేటీపీఎస్ రిటైర్డ్ ఏడీఈ వై.వెంకటేశ్వరరావు కు ఆశా గీతాంజలి- 2025 అవార్డు.

## రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా అవార్డు అందుకున్న వైవి

## అభినందించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల - కాంగ్రెస్ నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

పాల్వంచ : ప్రతిష్టాకరమైన ఆశా గీతాంజలి 2025 అవార్డు పాల్వంచకు చెందిన రిటైర్డ్ కేటీపీఎస్ ఏడిఈ వై. వెంకటేశ్వరరావు (వై.వి)కి బహుకరించారు.గిరిజన ఆదివాసి సాధికారత-జీవనోపాధి అనే అంశంపై వెంకటేశ్వరరావు అందించిన సేవలకు గుర్తింపుగా పై సంస్థ అవార్డును ప్రకటించింది. దీనిని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. వై.వి ని అభినందించిన కొత్వాల - కాంగ్రెస్ నాయకులువై.వి కి అవార్డు ప్రధానం చేయడాన్ని హర్షిస్తూ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు అభినందించారు స్థానిక అయ్యప్ప నగర్ లోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో వై.వి ని శాలువా, బొకేలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఆర్టిఐ మెంబర్ బాదర్ల జోషి, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, చింతా నాగరాజు, కాపర్తి వెంకటాచారి ధారా చిరంజీవి, వాసుమల్ల సుందర్, డిష్ నాగేశ్వరరావు, చాంద్ పాషా, ధర్మసోత్ ఉపేందర్, బాలాజీ నాయక్, కొత్తపల్లి రవి, కటుకూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# రేపు ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కొత్తవలస తహసీల్దార్ వారి కార్యాలయంలో ప్రత్యేక గ్రీవెన్స్ డే




శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి

శృంగవరపుకోట నియోజకవర్గం ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కొత్తవలస మండల తాసిల్దార్ కార్యాలయంలో రేపు ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ సోమవారం ఉదయం 10:00 నుండి కొత్తవలస తాసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేక గ్రీవెన్స్ డే నియోజకవర్గ మండల గ్రామ స్థాయిలో ఉన్న సమస్యలు ఏవైనా నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని త్వరతిరగతిన సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం కలుగుతుందని, "గ్రీవెన్స్ డే" కార్యక్రమాన్ని ఎస్.కోట నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

# రాపూరు రహదారికి రాహుకాలం.. ఆర్ అండ్ బీ అధికారులకు యమగండం!

**-ఘాట్ రోడ్డులో భారీ గొయ్యి: ప్రమాదంలో ప్రయాణికుల జీవనం**

**-టీ తాగుతూ కాలక్షేపం చేస్తున్న అధికారులు.. బాధ్యత ఎవరిదంటూ ప్రజల సూటి ప్రశ్న**



చిట్వేల్, అక్టోబరు 25: ఎల్లో సింగం ప్రతినిధి

నెల్లూరు జిల్లాలోని రాపూరు-చిట్వేల్ ఘాట్ రోడ్డు నేడు ఆర్ అండ్ బీ అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. నిత్యం భారీ వాహనాలు తిరిగే ఈ ముఖ్య రహదారిపై ఇటీవల కురిసిన వర్షాలకు ఒక పెద్ద గొయ్యి ఏర్పడటంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**-ప్రమాదంలో ప్రయాణం**

ఈ రహదారిలో ప్రయాణం ముఖ్యంగా రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులకు అత్యంత ప్రమాదకరంగా మారింది. భారీ వాహనాలు, ప్రభుత్వ బస్సులు, అనేక మంది ప్రయాణికులు నిత్యం ఈ మార్గం నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డులో ఏర్పడిన ఈ గొయ్యి కారణంగా ఏ క్షణంలోనైనా పెద్ద ప్రమాదం పొంచి ఉంది.

**-ఆకులు అడ్డుపెట్టి' విశ్వ ప్రయత్నాలు**

గొయ్యి వల్ల పొంచి ఉన్న ప్రమాదాన్ని నివారించడానికి స్థానికులే పూనుకున్నారు. అధికారులు స్పందించకపోవడంతో, వారు ఆకులు, కొమ్మలు అడ్డుపెట్టి ప్రమాదాన్ని సూచించడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. అధికారుల పనితీరుపై ప్రజలు పరిహాసంగా నవ్వుకుంటున్నారు.

**-అడ్రస్ ఎక్కడ**

స్థానికులు పలుమార్లు సంబంధిత ఆర్ అండ్ బీ అధికారులకు ఫిర్యాదు చేసినా, ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతు పనులు చేపట్టకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, సంబంధిత అధికారులు మాత్రం వర్షాకాలం సాకుగా చూపి, వేడివేడిగా టీ తాగుతూ, చలికి వెచ్చటి రగ్గు కప్పుకుని కులాసా కబుర్లు చెప్పుకుంటూ కాలం గడుపుతున్నారనేలిలి ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**-ప్రజల సూటి ప్రశ్న:**

"ఒకవేళ అనుకోని ప్రమాదం ఏదైనా జరిగితే బాధ్యత ఎవరిది వహిస్తారు" అంటూ ప్రజలు అధికారులను సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఆర్ అండ్ బీ అధికారులు ఇకనైనా నిద్రలో నుంచి మేల్కొని, ప్రజల ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే రోడ్డును బాగు చేయాలంటూ రాపూరు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సైకో జగన్మోహన్

## టీడీపి నాయకురాలు గులివిందల లీలావతి

**విజయవాడ ఎల్లో సింగం**

నందమూరి బాలకృష్ణ పై జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆయన సైకోతనానికి నిదర్శనం అని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ డ్వాక్రా అంగన్వాడీ మహిళా అధ్యక్షురాలు గులివిందల లీలావతి మండి పడ్డారు. ప్రభుత్వ విప్ శాసనసభ్యులు గౌరవ శ్రీ బోండా ఉమా మహేశ్వరరావు గారి ఆదేశాల మేరకు. ఆమె ప్రెస్ మీడియా తో మాట్లాడుతూ

నీచ సంస్కృతికి, రౌడీ సంస్కృతి,దోపిడి దౌర్జన్య సంస్కృతితో,రాష్ట్రాన్ని దోచుకుని రాష్ట్రాన్ని భ్రష్ట్ పట్టించిన వ్యక్తి అని అన్నారు. 50 సంవత్సరాల సుదీర్ఘ కళామతల్లి సేవలో చరిత్ర సృష్టించిన బాలకృష్ణను విమర్శిస్తే ఆకాశ మీద ఉమ్మి వేసినట్లే అని లీలావతి మండిపడ్డారు, జగన్ కంటే దొంగ దోపిడీదారుడు ఎవ్వరూ ఉండరని వ్యాఖ్యానించారు



"జే బ్రాండ్" మద్యంతో పేదల బతుకులు బుగి చేసిన ద్రోహి దుర్మార్గుడు జగన్ అంటూ ధ్వజమెత్తారు. గౌరవప్రదమైన విశిష్టమైన ప్రెసిడెంట్ మెడల్ పేరును ని "జే బ్రాండ్" మందుకు పెట్టావంటే అంతకంటే సైకోతన%శీ% ఎక్కడన్నా ఉంటుందా అంటు ప్రశ్నించారు, బాలకృష్ణపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగన్మోహన్ రెడ్డి పై స్పీకర్ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భముగా ఆమె డిమాండ్ చేశారు ఇలాంటి అసెంబ్లీలో బూతులు సంస్కృతిని తీసుకువచ్చిన దరిద్రుడు జగన్ అంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు, ఎన్టీఆర్ బిడ్డ భువనేశ్వరమ్మను నిండు సభలో వైసీపీ ఎమ్మెల్యేలు అవమానకర%శీ%గా మాట్లాడినప్పుడు గాడిదలు కాస్తున్నావా అంటూ ప్రశ్నించారు ఆడవారి పట్ల అసభ్యకరంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యేలను ప్రోత్సహించిన దరిద్రమైన క్యారెక్టర్ జగన్ అని వ్యక్తం చేశారుఆస్తి కోసం కన్నతల్లిని తోడబుట్టిన చెల్లిని రోడ్డున పడేసి ఎంతో మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను దారుణంగా హత్యచేయించిన నరరూప రాక్షసుడు జగన్ అంటు మండిపడ్డారు, సీఎం చంద్రబాబు గారు, మంత్రి లోకేష్ గారు, రాష్ట్రంలో పెట్టుబడులు సేకరించడానికి, పరిశ్రమలు తేవడానికి నిద్రాహారాలు మాని పని చేస్తుంటే రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేందుకు జగన్ సైంధవుడులా ఉన్నాడని విమర్శించారు, రాష్ట్ర పరిపాలన చేతకాని జగన్మోహన్ రెడ్డి అని అలాంటి వ్యక్తి... బాలకృష్ణని విమర్శిస్తే చూస్తూ ఊరుకోమన్నారు, మరోసారి బాలకృష్ణపై నోరు జారితే తాము చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు, అధికారం కోల్పోయేసరికి జగన్ కి పిచ్చి పట్టిందని విమర్శించారు, రాష్ట్ర ప్రజలు ఓట్లిస్తే కనీసం అసెంబ్లీకి కూడా రాని జగన్ మరోసారి బాలకృష్ణ పై అవాకులు చవాకులు మాట్లాడితే నాలుక కోస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 57వ, డివిజన్ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షురాలు శ్రీమతి ఉషరాణి గారు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు సరోజని గారు పాల్గొన్నారు.

# విజయవాడలో MRPS, MSP అనుబంధ సంఘాల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు 22-10-2025, గురువారం, MRPS, MSP అనుబంధ సంఘాల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం విజయవాడలో జరిగిందిఈ కార్యక్రమానికి 600 మంది కార్యకర్తలకు అడిగిన వెంటనే కాదనకుండా భోజనాలు ఏర్పాటు చేసిన,లిప్రభుత్వ విప్, మా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం శాసనసభ్యులు గౌ:శ్రీ బొండా ఉమామహేశ్వరరావు గారు ఏర్పాటు చేసి యున్నారు అందుకు కృతజ్ఞతగా ఈరోజు శ్రీ బొండా ఉమామహేశ్వరావు గారిని వారి ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసి, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి తరపున మరియు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం తరపున, MLA గారిని, MSP జాతీయ నాయకులు మంద వెంకటేశ్వరరావుమాదిగగారి చేతుల మీదుగా దృశ్యాలువతో సత్కరించి, ప్రతేక కృతజ్ఞతలు ధన్యవాదాములు తెలియజేశాము ఈ కార్యక్రమంలో MLA గారి %ూా% గంట కృష్ణమోహన్ గారిని మరియు TDPనాయకులను సన్మానించడం జరిగింది, msp రాష్ట్ర నాయకులు కాంపాటి వెంకటేశ్వరరావుమాదిగ, సెంట్రల్ నియోజకవర్గం ఇంచార్జ్ నూకపోగు యేసుమాదిగ, %చీ=% జిల్లా అధికార ప్రతినిధి లింగాల



నరసింహులుమాదిగ, నూతనంగా ఎన్నుకున్న MRPS NTRజిల్లా అధికార ప్రతినిధి దేవులూరి టోనిమాదిగ, మరియు TDP SC సెల్ నాయకులు, గడ్డం రాజుగారు, నాందేటి ప్రేమ్ గారు, బొడ్డు కిషోర్ గారు, 59 వ డివిజన్ టిడిపి అధ్యక్షులు ఆకుల సూర్య ప్రకాష్ గారు, సింగ్ నగర్ డివిజన్ కార్యదర్శి బుదాల సురేష్ గారు పాల్గొన్నారు

# చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**-ప్రజా సమస్యలు పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా**
**-ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే గారు.**
**-సాధ్యమైనంత త్వరగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తా**
**-పార్టీలకు అతీతంగా ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని .**



**తిరుపతి, (ఎల్లో సింగం)**

తిరుపతి రూరల్ మండలంలోని రఘునాథ రిసార్ట్స్ లోని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజా దర్బార్ నిర్వహించారు. ఆరు మండలాల నుంచి వచ్చిన ప్రజలు నుండి అర్జీలు స్వీకరించి.ఎదుర్కొంటున్న సమస్యను విన్న ఎమ్మెల్యే .ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరిస్తూ ఆయా మండలాలకు సంబంధించిన అధికారులకు అందజేస్తా అని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్, తహసిల్దార్ కార్యాలయలలో ప్రజా వేదిక నిర్వహిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన వారి సమస్యను విన్న ఎమ్మెల్యే. సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తా అని తెలిపిన ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల కూటమి పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# పరిసరాలుశుభ్రంగా ఉండాలి



**సీతంపేట అక్టోబర్25(ఎల్లోసింగం)**

పాఠశాలపరిసరాలుపరిశుభ్రంగాఉండాలని ఐటిడిఎ పిఒ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు. శనివారం ఆయన స్థానికబాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగావిద్యార్థులకు పెడుతున్న భోజనాన్ని తిని, రుచినిపరిశీలించారు. విద్యార్థులకు పెడుతున్న భోజనంమరింత రుచికరంగా ఉండాలని, శుభ్రతతోఉండాలని ఆదేశించారు. మెనూ ప్రకారంభోజనంపెట్టాలనిసూచించారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ నీలంనాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# ఐటిఐ ద్వారా ఉపాధి అవకాశాలు



**సీతంపేట అక్టోబర్ 25(ఎల్లోసింగం)**

ఐటిఐ శిక్షణల ద్వారా విద్యార్థులు విస్తృత ఉపాధి అవకాశాలుపొందవచ్చని ఐటిడిఎ పిఒ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు. శనివారం ఆయనస్థానిక ఐటిఐ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగాకళాశాలలో ఉన్న అన్నిట్రేడ్ల ల్యాబ్లను పరిశీలించారు. ల్యాబ్లో నిర్వహణ బాగుందన్నారు. అదే విధంగావిద్యార్థులతో మాట్లాడుతూ ఐటిఐ శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాతదూరప్రాంతాలకు వెళ్లి ఉద్యోగాలు చేయాల్సి ఉంటుందని ఆ అవకాశాలనువదులుకోవద్దని అన్నారు. దూర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేయడం వల్ల అనుభవంవస్తుందని సూచించారు. దూరప్రాంతాలకు వెళ్లలేని వారు స్వయం ఉపాధిపొందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో కళాశాలప్రిన్సిపాల్ గోపాలకృష్ణ ఇతర ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నవంబర్ నెల ఏడో తారీఖున సెంట్రల్ నియోజకవర్గం లోని ఎస్ఆర్ఆర్ %&% సివిఆర్ కాలేజీ గ్రౌండ్స్ నందు ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు గారి ఆధ్వర్యంలో జరగబోయే మెగా జాబ్ మేళా లో పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, బి.టెక్ పూర్తిచేసిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా 28 కంపెనీలను పిలిపించి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని నియోజవర్గంలోని నిరుద్యోగ యువత అందరూ పాల్గొనే విధముగా చేయడానికి పోస్టర్స్ ని లితెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, నాగ వంశ సాధికార సంస్థ చైర్మన్ ఎరుబోతు రమణారావు, 60,61 డివిజన్ల క్లస్టర్ ఇంచార్జి దాసరి కనకారావు61 డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆకుల సూర్య ప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొకర ఆదిబాబు విడుదల చేయడం జరిగింది.

# వైసీపీ ప్రభుత్వ హయాంలో జీసీసీని నిర్వీర్యం చేశారు

## కూటమి ప్రభుత్వంలో జీసీసీ ఉద్యోగులను ప్రమోషన్లు ఇచ్చి ఆదుకున్నారు

### రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



రంపచోడవరం (ఎల్లో సింగం ప్రతినిధి): అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు కిడారి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జీసీసీ పై విమర్శించే నైతిక హక్కు వైసీపీ పార్టీకి లేదని 2020 మార్చి 2024వ సంవత్సరంలో ఎం ఎల్ ఎస్ గోడౌన్లు సివిల్ సప్లయ్ కి ఇవ్వాలని వైసీపీ ప్రభుత్వంలోనే నాటి ప్రభుత్వనికి జీసీసీ మేనేజింగ్ డైరెక్టర్ 21-05-2020 అలాగే 04-03-2024వ సంవత్సరాములో ప్రభుత్వనికి లేఖ రాసిన మాట వాస్తవం కదా! నాటి నుండి నేటి వరకు జీసీసీని బలోపేతానికి కృషి చేసింది తెలుగుదేశం పార్టీయే నని గత వైసీపీ ప్రభుత్వంలో జీసీసీ లో ఒక నాటి నుండి నేటి వరకు జీసీసీని బలోపేతానికి కృషి చేసింది తెలుగుదేశం పార్టీయే నని గత వైసీపీ ప్రభుత్వంలో జీసీసీ లో ఒక ఉద్యోగం గాని గిరిజన కార్పొరేషన్ ఒక ఉద్యోగం గాని ఒక ప్రమోషన్ కానీ ఇచ్చారా!అని రాష్ట్ర జీసీసీ చైర్మన్ వైసీపీ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు వైసీపీ నాయకులపై ఘాటు విమర్శలు చేసారు కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి రెండు పెట్రోల్ బంకులు 1982వ సం లో ఉద్యోగం పొందిన జీసీసీ ఉద్యోగస్తులకు ప్రమోషన్ లు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వనికి దక్కుతుందని త్వరలో సేల్స్ మెన్ లను జూనియర్ అసిస్టెంట్ లుగా ప్రమోషన్ లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని కూటమి ప్రభుత్వంలో గిరిజన ప్రాంత కాఫీ రైతులకు ఎన్నడూ లేని విధంగా కాఫీ రేట్లు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదని కానీ గత వైసీపీ ప్రభుత్వంలో కాఫీ రైతులకు తీవ్ర ఆన్యాయం చేసిందని వైసీపీ నాయకులు ఆత్మ విమర్శన చేసుకోవాలని నిరధార ఆరోపణలు చేయడం మంచిది కాదని వైసీపీ నాయకులు ఆత్మవిమర్శన చేసుకోవాలని రాష్ట్ర జీసీసీ చైర్మన్ ఘాటుగా స్పందించారు ఈ కార్యక్రమం బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు,దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ముంచంగిపుట్టు మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్రాయ్,మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవ రావు,అరకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నెగెలా సుందర్ రావు,మాజీ కో ఆపేరేటివ్ డైరెక్టర్ టమికె నూకరాజు, క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్,మహిళా ప్రధాన కార్యదర్శి ఎల్ బి కళావతి,గూడ వైస్ సర్పంచ్ రాంబాబు గూడ వార్డు మెంబెర్ కిల్లో రాంబాబు టీడీపీ యువ నాయకులు మురళి, సాగర్, స్వామి,శోభన్ తదితరులు పాల్గొన్నారు

# ఐటిడిఏ రంపచోడవరం ముట్టడి..ఏఐకేఎంఎస్ రంపచోడవరం

## డివిజన్ కార్యదర్శి ఫలాల లచ్చిరెడ్డి

రంపచోడవరం (ఎల్లో సింగం ప్రతినిధి): రంపచోడవరం ఐటీడీఏ ఆఫీసుని 27-10-2025 సోమవారం ముట్టడి చేయడం జరుగుతుందని ఏ ఐ కె ఎం ఎస్ రంపచోడవరం డివిజన్ కార్యదర్శి పల్లాల లచ్చిరెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ

1. రంపచోడవరం మండలం రంపచోడవరం సమీపంలో ఉన్న పందిగుంట భూములు 27 సంవత్సరాలాగా పొజిషన్లో ఉంటూ సాగు చేస్తున్న ఆదివాసీలకు పట్టాలి ఇవ్వాలి. అలాగే అడ్డతీగల మండలం దాన్యం పాలెం చిన్న మొలకలగడ్డ పెద్ద మనకున్న గడ్డ దేవీపట్నం మండలం ఎం రావిలంక చిన్న బియ్యంపల్లి 2. రంపచోడవరం డివిజన్ లో నివసిస్తున్న ఆదివాసీలకు హౌసింగ్ కు పొజిషన్ సర్టిఫికెట్స్ ఇవ్వాలి అలాగే అందరికీ గృహాలు మంజూరు చేయాలి అదేవిధంగా 2016 -17 సంవత్సరంలో నిర్మించిన ఇల్లుకు బిల్లులు మంజూరు చేయలా అసంపూర్తిగా ఉన్న ఇల్లు పూర్తిగా నిర్మాణం చేపట్టాలి
3. రంపచోడవరం ప్రత్యేక ఆదివాసి జిల్లాగా ప్రకటన చేయాలి
4. కోర్టు రద్దు బచ్చన జీవో నెంబర్ మూడు స్థానంలో ప్రత్యేకమైన జీవో తీసుకువచ్చి 100% ఉద్యోగులకు ఆదివాసీలకు ఇవ్వాలి 5. రంపచోడవరం అసెంబ్లీ నియోజవర్గ పరిధిలో ప్రతి గ్రామానికి రోడ్లు ఏర్పాటు చేయాలి అదే విధంగా తప్పనిసరిగా ప్రతి గ్రామానికి ఆర్టిసి బస్సు సదుపాయాలు ఏర్పాటు చేయాలి
6. పది ఎకరాల భూమి ఉన్నవారికి రద్దుపరిచిన వెతంతు వికలాంగుల అన్ని రకాల పెన్షన్లు, రేషన్ తిరిగి మంజూరు చేయాలి
7. ఏజెన్సీలో నాటుసారా తయారీ అమ్మకాలు, బెల్ట్ షాపులు పై ఉక్కు పాదం మోపాలి 8 పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాసితులకు పూర్తిస్థాయిలో నష్టపరహారం హక్కుగా తక్షణ అందించాలి
9. నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలను రద్దు పరచాలి
10. పంచాయితీ, అంగన్వాడీ భవనములు శిథిలావస్థలో ఉన్న వాటిని పుర నిర్మాణం చేపట్టాలి
11. ప్రమాద వైశాత్తు కుటుంబ పెద్ద మరణిస్తే తక్ష నం పది లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వచ్చేలా ఏర్పాటు చేయాలి
12. జల్ జీవన్ మిషన్లో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలి. 13. పాపికొండలు అభయ అరణ్యం ను రద్దు పరచాలి
14. ఏజెన్సీ ప్రాంతంలో ఉపాధి హామీ పథకంలో తప్పనిసరిగా ఒక కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలి
15. రంపచోడవరం డివిజన్లో మాత శిశు మరణాలు తక్షణం అరికట్టాలి మరణించిన కుటుంబాలకు ఒక్కొక్కళ్ళకి 50 లక్షలు నష్టపరిహారం అందించాలి
16. ఉపాధి హామీ పథకంలో తప్పనిసరిగా ఒక కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలనీ ఈ సమస్యల సాధనకై ప్రతి ఒక్కరు సహకరించాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి ప్రజలు



ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## దేవీపట్నం మండల టీడీపీ అనుబంధ సంఘాల ఎస్టీ కమిటీ అధ్యక్షుడిగా సోదే వెంకన్న దొర

దేవిపట్నం ( ఎల్లో సింగం ప్రతినిధి): రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి ఆదేశాల మేరకు దేవీపట్నం మండల అనుబంధ సంఘాల ఎస్టీ కమిటీ సభ్యులను నియమించడం జరిగిందని మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఓ ప్రకటనలో తెలియజేశారు. అధ్యక్షునిగా సోదే వెంకన్న దొర నియమితులయ్యారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ప్రధాన కార్యదర్శిగా కోండ్ల చిరంజీవి రెడ్డి, ఉపాధ్యక్షులుగా మిర్తివాడ వీరబాబు,సోమల వెంకటరామిరెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శులుగా బోయిన రాజేష్ రెడ్డి,తుర్రం బాపన్న దొర కొండ్ల రామకృష్ణారెడ్డి, కార్యదర్శులుగా కందికొండ గౌరీశ్వరి, చవలం కుమార్ రాజు, మడకం వెంకన్న బాబు, సభ్యులుగా ఇరేటి శివ పార్వతి, కారం సత్యనారాయణ, జమ్మి కవిత, చెదల ప్రసాద్ రెడ్డి,కలుమ్ తమన్నా దొర, నియమించామని తెలియజేశారు ఈ నియామకాల పట్ల నూతనంగా నియమితులైన సభ్యులందరూ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ గారికి, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు గారికి, రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శిరీష దేవి గారికి, నియోజవర్గ పరిశీలకులు కొల్లు బోయిన శ్రీనివాస్ యాదవ్ గారికి, దేవీపట్నం మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు గారికి మండల నాయకులు అందరికి కూడా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు. అంతేకాకుండా టిడిపి పార్టీకి మరియు మాకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని మరియు పార్టీ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకొని వెళ్తు అందరికి అందుబాటులో ఉంటామని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన్ రావు,తైలం గంగాధర్, సొసైటీ అధ్యక్షులు మాగాపు బాబురావు,ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జొన్నలు రాంబాబు (నాని),కేశవరపు చంద్ర కుమార్(పండు),మాజీ తెలుగు యువత కార్యదర్శి చవలం శివరామకృష్ణ, అడబాల వీరభద్రరావు, జొన్నల శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ పల్లపాటి నాగేశ్వరరావు, పేరుగాని ఏసు,ఈరేటి బ్రహ్మాజీరావు,ఈత శివాజీ చారపు రాంబాబు, కాసాని వెంకటేశ్వరరావు, మట్ట నరసింహమూర్తి(కాపు), కొత్తపల్లి అన్నవరం, కారం పోచమ్మ, పుట్టపల్లి మల్లేష్,కర్రి రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.






మచిలీపట్నం అక్టోబర్ 25: -ఎల్లో సింగం న్యూస్ ఈ నెల 28, 29, 30 తేదీలలో జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు దినాలుగా ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు.మోంత తుఫాన్ కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా నివారించే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఇతర విద్యాసంస్థలు అన్నింటికి 3 రోజులపాటు సెలవు దినాలుగా ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు జిల్లాలోని సాంఘిక సంక్షేమ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులందరూ ఈనెల 26 వ తేదీ ఆదివారం సాయంత్రంలోగా వారి వారి ఇండ్లకు వెళ్లే విధంగా పర్యవేక్షించాలన్నారు. ఈ విషయమై క్షేత్రస్థాయిలో సజావుగా అమలయ్యే విధంగా జిల్లా విద్యాధికారి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# ఉన్నత విద్యకు ప్రత్యేక శ్రద్ధ - ఎమ్మెల్యే విజయ్ చంద్ర



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పార్వతీపురం నియోజకవర్గంలో ఉన్నత విద్యకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్ర కళాశాల విద్యా డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తాను కలిసి బలిజిపేట మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు వినతిపత్రం అందజేశామన్నారు. అలాగే జిల్లా కేంద్రంలో పీజీ కళాశాల మంజూరు చేయాలని ఉన్నతాధికా దృష్టికి తీసుకురడం జరిగిందన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఎస్విడి కళాశాలలో పీజీ తరగతులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో ఉన్నత విద్య అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు వివరించారు. వెనుకబడిన ప్రాంతంగా ఉన్న నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మారుమూల ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను దరి చేర్చడమే తన లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తెలిపారు.

# జర్నలిస్ట్ కుటుంబానికి ఎమ్మెల్యే యార్లగడ్డ పరామర్శ



గన్నవరంఎల్లో సింగం

గన్నవరం : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నెక్కలపు శ్రీనివాసరావు కుటుంబాన్ని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పరామర్శించారు. శనివారం మధ్యాహ్నం ఎమ్మెల్యే యార్లగడ్డ గన్నవరం గౌడ పేటలోని శ్రీనివాసరావు నివాసానికి చేరుకుని శ్రీనివాస్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ సుమారు 8 సంవత్సరాల క్రితం తాను నియోజవర్గానికి వచ్చినప్పటినుండి శ్రీనివాస్ తో పరిచయం ఉందని గుర్తుచేసుకున్నారు. ప్రజాశక్తిలో పనిచేస్తున్నప్పటికీ ఏ పార్టీకి కొమ్ము కాయకుండా వార్తలు రాసేవారని తెలిపారు. మృతి చెందిన శ్రీనివాసరావు కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గౌడ పేటలోని స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎమ్. సురేంద్ర సోదరి ఈశ్వర విజయలక్ష్మి ఇటీవల మరణించగా సాయంత్రం శ్రీనగర్ లోని విజయలక్ష్మి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. గన్నవరం నియోజకవర్గ టిడిపి క్లస్టర్ కన్వీనర్ షేక్ కరీముల్లా సోదరి షేక్ మస్తాన్ బీ ఇటీవల మరణించగా,మస్తాన్ బీ కుటుంబ సభ్యులను యార్లగడ్డ పరామర్శించారు. తదుపరి గన్నవరం మండలం దావాజీగూడెం గ్రామానికి చేరుకున్న యార్లగడ్డ ఇటీవల మరణించిన కోనేరు కృష్ణారావు చిత్రపటానికి యార్లగడ్డ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండల టీడీపీ అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, ఎంపీటీసీ పటమట రంగారావు, వైస్ ఎంపిపి కొమ్మరాజు సుధీర్, టీడీపీ నాయకులు గొంది నరేంద్ర, ఎంపీటీసీ మద్దినేని వెంకటేశ్వరావు, నాగార్జున, రంగబాబు, కొమ్మరాజు సుధీర్, పాలడుగు నాని, మన్నెం శ్రీనివాసరావు, ధర్మారావు, కారంపూడి సాంబయ్య, బస్సే నాగప్రసాద్, కొసరాజు రాము, తదితర టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో కార్యాలయంలో అధికారుల సమావేశం



నందలూరు, అక్టోబర్ 25, (ఎల్లో సింగం ప్రతినిధి)

అన్నమయ్య జిల్లాలో నిరంతరంగా భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా, నందలూరు మండలములోని గ్రామాల్లో నీటి నిల్వలు, చెరువులు, వాగులు పొంగిపొర్లడం, రోడ్ల దెబ్బతినడం, నీరు నిల్వ ఉండటం వంటి పరిస్థితులు ఏర్పడిన దృష్ట్యా, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టవలెనని అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం,ఈ క్రింది సూచనలు జారీ చేయబడుచున్నవి.నందలూరు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, ఫీల్డ్ సిబ్బంది తమ తమ ప్రధాన కార్యాలయాలలోనే తప్పనిసరిగా ఉండి విధులు నిర్వర్తించవలెను.అందరు సిబ్బందికి ఏ విధమైన సెలవులు (సాధారణ, అత్యవసర, సి,ఎల్, ఈ,ఎల్ మొదలైనవి) మంజూరు చేయబడవు. ఇప్పటికే సమర్పించిన సెలవు దరఖాస్తులు కూడా రద్దు చేయబడినట్లుగా పరిగణించాలి.సమయపాలన కచ్చితంగా పాటించాలి. ఉదయం నిర్దిష్ట సమయానికి హాజరై, విధులు పూర్తయ్యే వరకు కార్యాలయాలలో అందుబాటులో ఉండవలెను.అందరు సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండి అత్యవసర పరిస్థితులలో తక్షణ చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలి. మండల, డివిజనల్ మరియు జిల్లా స్థాయి ఉన్నతాధికారులు ఫోన్ ద్వారా సంప్రదించినప్పుడు, తక్షణమే ఫోన్ కాల్స్ లిఫ్ట్ చేసి స్పందించాలి. ఏ విధమైన ఆలస్యం,నిర్లక్ష్యం,స్పందన లేకపోవడం తీవ్రంగా పరిగణించబడుతుంది.గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించడం, చెరువులు, వాగులు, రోడ్ల పరిస్థితులపై పర్యవేక్షణ చేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం, శుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం, ప్రమాదకర ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులు ప్రదర్శించడం ఇటువంటి సూచనలు ఇవ్వడం జరిగినది.

# వర్షపు నీళ్లతో నిండిన వంటగది



నందులూరు, అక్టోబర్ 25,(ఎల్లో సింగం ప్రతినిధి)

ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో ఉన్నప్పుడు ఐఏఎస్ ఐపీఎస్ పాఠశాలగా గుర్తింపు తెచ్చుకున్న నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేడు పేరు గొప్ప ఊరు దిబ్బ లాగా తయారైందని జనసేన పార్టీ నాయకులు కొట్టే శ్రీహరి మరియు స్కూల్ చైర్మన్ ఉపేంద్ర తెలిపారు.డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం తయారుచేసే వంటగది కూలడానికి సిద్ధంగా ఉందని స్లాప్ నుంచి నీరు పడుతూ రూమంతా వర్షపు నీరుతో పాడు పడిందని ఇనుప టేబుల్ తో నింపబడి ఉందని తెలిపారు.గత వైకాపా ప్రభుత్వం నాడు నేడు కింద ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేశామని ఊదగొట్టే ప్రచారం చేసుకుందని తెలిపారు.ఎన్డీఏ కూటమి నాయకులు కలిసి నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అభివృద్ధి కోసం పాటుపడాలని.ఈ సమస్యను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకుపోవాలని తెలిపారు.



ఈ రోజు కుప్పం వాణి మహల్ కళ్యాణ మండపంలో కుప్పం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సెరికల్చర్ (పట్టు) రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ శాఖ అధికారులు, ఉపాధి హామీ శాఖ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా %రూా% మునిరత్నం , ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ , డాక్టర్ సురేష్ హాజరయ్యారు. వారు పట్టు వ్యవసాయం చేస్తున్న రైతుల సమస్యలను ఆత్మీయంగా తెలుసుకొని, వాటిని ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అలాగే ప్రస్తుతం ఉన్న 6,690 ఎకరాల పట్టు సాగును 15,000 ఎకరాలకు పెంచాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కుప్పంలో విషాదం..



ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ప్రమాదవశాత్తు గోడ కూలి పారిశుద్ధ కార్మికుడు ఒకరు మృతి ,ముగ్గురికి గాయాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన కుప్పం మున్సిపాలిటీ చైర్మన్ వి సెల్వ రాజు , కుప్పం మునిసిపాలిటీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్ మరియు కుప్పం కమిషనర్ .



తెలుగుదేశం పార్టీ అధినేత, కుప్పం ముద్దుబిడ్డ, రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు గారు కుప్పం నియోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై కుప్పం మండల పరిధిలోని వి మిట్టపల్లి గ్రామానికి చెందిన 25 కుటుంబాలు శనివారం తెలుగుదేశం పార్టీ లో చేరారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ నాయకులు కండువాను కప్పి ఆహ్వానించడం జరిగింది...

# సూళ్లూరుపేట లో ఘనంగా నాగుల చవితి



సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం

సూళ్లూరుపేట నందు నాగుల చవితి ప పండుగ సందర్భంగా భక్తులు శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానం నందు గల పుట్ట వద్దకు అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి పుట్టలో పాలు పోసి వారి మొక్కలు తీర్చుకున్నారు భక్తులు పూజలు చేయుట జరిగినది.ఈ సందర్భంగా చెంగాళమ్మ గుడి వద్ద గల పుట్ట వద్ద విశేష పుష్పాలంకరణ చేయుట సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి బి. ప్రసన్నలక్ష్మీ పర్యవేక్షణలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయుట జరిగినది.

# గంజాయి అక్రమ రవాణా నిందితుడిపై పీడియాక్టు నమోదు

## గంజాయి కేసుల్లోని నిందితుడు శివశంకర్ రెడ్డిపై పీడియాక్ట్ నమోదు చేసిన జూలూరుపాడు పోలీసులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

జూలూరుపాడు. నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడి జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులలో నిందితుడిగా ఉన్న దుగ్గెంపూడి శివశంకర్ రెడ్డి అనే వ్యక్తిపై జూలూరుపాడు పోలీసులు పీడియాక్టును నమోదు చేయడం జరిగింది.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సూచనల మేరకు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ సలహాలతో జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి బూర్గంపాడు మండలం సారపాక,తాళ్లగొమ్మూరుకు చెందిన నిందితుడు శివశంకర్ రెడ్డిపై పీడియాక్ట్ నమోదుకై ఉన్నతాధికారులకు తగిన పత్రాలను సమర్పించారు.అక్రమార్జనే ధ్యేయంగా అలవాటుగా నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న నిందితుడు శివశంకర్ రెడ్డిపై బూర్గంపాడు,జూలూరుపాడు హైదరాబాద్ బాలనగర్ పోలీస్ స్టేషన్ల నందు కేసులు నమోదు చేయడం జరిగింది.తనపై ఉన్న కేసులలో జైలుకు పోయి తిరిగి వచ్చి తీరు మార్చుకోకుండా మరలా గంజాయి రవాణాకు పాల్పడుతున్న నిందితుడిపై పీడి యాక్టును అమలు చేస్తూ 23 అక్టోబర్ 2025న పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది.ఉన్నతాధికారుల నుండి పీడియాక్ట్ ఉత్తర్వుల కాపీనీ అందుకున్న జూలూరుపాడు పోలీసులు చర్లపల్లి జైలు అధికారుల సమక్షంలో నిందితుడికి అందజేశారు.గంజాయిని అక్రమంగా రవాణా చేసి నిందితుడు శివశంకర్ రెడ్డి సంపాదించిన ఆస్తులను కూడా గతంలో గౌరవ కోర్టు వారి ఆదేశాలతో జూలూరుపాడు పోలీసులు జప్తు చేయడం జరిగింది.గంజాయి కేసుల్లోని నిందితుడిపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు పీడియాక్ట్ ను నమోదు చేయడం జరిగిందని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.ఇలాంటి నేరస్తుల వలన ఎంతో మంది యువత మత్తుకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు.అందుకే గంజాయి సమూల నిర్మూలన కొరకు జిల్లా పోలీస్ శాఖ తరపున చైతన్యం – డ్రగ్స్ పై యుద్ధం అనే కార్యక్రమాన్ని చేపట్టి అక్రమ రవాణాను అరికట్టడంతో పాటు,జిల్లా ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.అలవాటుగా ఇలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి,వారిపై కూడా పీడియాక్టులను నమోదు చేయనున్నామని తెలియజేసారు.నిందితుడు శివశంకర్



రెడ్డిపై పీడి యాక్ట్ నమోదయ్యేలా కృషి చేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# సిపిఐ వందేళ్ల ఉత్సవాల జయప్రదానికి కదలిరండి

## గడపగడపకు శతవసంతలు

**-డిసెంబర్ 26న ఖమ్మంనగరంలో జాతీయస్థాయి బహిరంగసభ**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : దేశ స్వతంత్ర పోరాటం నుంచి పురుడుపోసుకొని ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని నవభారత నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించిన  భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందంబంగా జరుగుతున్న శత వసంతోత్సవాకు అన్నివర్గాల ప్రజలు తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో జరగనున్న జాతీయ స్థాయి ఉత్సావాలను జయప్రదం చేయాలని కోరుతూ జిల్లా వ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని శనివారం అయన ప్రారంభించారు. పట్టణంలోని రామవరం ఏరియా ప్రచార కార్యక్రమం, నిధివసూళ్ల కార్యక్రమాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ వందేళ్ల ఉత్సావాలు ఖమ్మం నగరం వేదికవుతోందని, 40దేశాలకు చెందిన ప్రతినిధులు, వివిధ రాష్ట్రాలకు చెందిన కమ్యూనిస్టు పార్టీ ప్రముఖులు ఈ ఉత్సావాల బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. జిల్లా నుంచి లక్ష మందిని తరలించేందుకు లక్షయంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్నికేంద్రాల్లో ప్రచార కార్యక్రమాలు, నిదివసోళ్లను కార్యక్రమం ప్రారంభమయ్యని తెలిపారు. ప్రతిష్టాత్మకంగా జరిగే కార్యక్రమం విజయాంతంకోసం అన్నివర్గాల ప్రజలు తోడ్పాటునందించాలని అయన కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, ఎస్ కె ఫహీమ్, జిల్లా కౌన్సిల్





సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, పద్మ, నాయకులు గోపికృష్ణ, డబ్బెట్టి గురుమూర్తి, పాటి మోహన్, గుత్తుల శ్రీనివాస్, గుగులోత్ నగేష్, తూముల శ్రీనివాస్, ఖయూమ్,జలీల్, కృష్ణ, బాలాజీ, కోరిమి సురేష్ దితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 26 ఆదివారం సత్తుపల్లి లో జరిగే మెగా జాబ్ మేళా

**ఏర్పాట్లు పరిశీలిస్తున్న డైరెక్టర్ పి అండ్ పి కె వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

సత్తుపల్లి : రాణి సెలెబ్రేషన్స్ ఫంక్షన్ లో సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో సత్తుపల్లి సింగరేణి వారి సహకారం తో ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి ప్రారంభం అయ్యే మెగా జాబ్ మేళా ఏర్పాట్లు ను స్వయంగా పరిశీలించి, పలు సూచనలు తెలియజేసిన సింగరేణి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కే వెంకటేశ్వర్ల , డాక్టర్ మట్టా దయానంద్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఈ మెగా జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని అధిక సంఖ్యలో కార్యక్రమానికి హాజరై జీవనభృతికి అవసరమైన ఉద్యోగాలను పొందుకోవాలన్నారు.ఈ జాబ్ మేళాలో పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంబీఏ, పీజీ, ఫార్మసీ వంటి అర్హతలతో 18 నుండి 40 ఏళ్ల వయస్సు గల యువతీ యువకులు పాల్గొనవచ్చని, అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరయ్యేటప్పుడు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, వాటి జిరాక్స్ కాపీలు వెంట తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు తో పాటు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కే వెంకటేశ్వర్లు , ఎస్ఓటు జిఎం జివి కోటిరెడ్డి, డిజిఎం  పర్సనల్ జీవి మోహన్ రావు, కిష్టారం ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎంవీ.నరసింహారావు,  జివిఆర్ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్. జాబితా పకడ్బందిగా తయారు చేయాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

ఎస్.ఐ.ఆర్. ఓటర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్ల తో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫిరెన్స్ కు  కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అధనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని, 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్. తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 ఎస్.ఐ.ఆర్. డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ.ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ లో భాగంగా క్యాటగిరి ‘ఏ’ ని బి.ఎల్.ఓ. యాప్ ద్వారా ధృవీకరిస్తామని, క్యాటగిరి సి, డి లింక్ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. ఈ.ఆర్.ఓ. కార్యాలయంలో ఇద్దరు బూత్ స్థాయి అధికారులను ప్రత్యేకంగా కేటాయించి శనివారం నాటికి మ్యాపింగ్ పూర్తి చేస్తామని అన్నారు.ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఎలక్షన్ సెల్ సూపరడెంట్ రంగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐపీఎస్ ఆదేశాల మేరకు

## డ్రగ్స్‌పై చైతన్య యుద్ధం

**టూ టౌన్ ప్రతాప్ సిఐ ఆధ్వర్యంలో**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం



కొత్తగూడెం కార్యక్రమం లో భాగంగా శనివారం రామవరం సమీపంలోని ఎకలవ్య మోడల్ స్కూల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టూ టౌన్ సీఐ ప్రతాప్ హాజరై విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మనీషా , ఎ ఎస్ ఐ ఝాన్సీ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# భద్రాచలంలో ట్రావెల్ బస్సులకు ఎంవీఐ స్పెషల్ డ్రైవ్

## అనుమతులతో పాటు రక్షణ చర్యలు పాటించాలి

### భద్రాచలం ఎంవీఐ వెంకట పుల్లయ్య





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

భద్రాచలంలో ట్రావెల్ బస్సులకు ఎంవీఐ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.కర్నూల్ లో జరిగిన బస్సు ప్రమాదం నేపథ్యంలో నేపథ్యంలో భద్రాచలం నుండి బయలుదేరే ట్రావెల్ బస్సులు చెకింగ్ చేసారు. అనుమతులతో పాటు సెఫ్టి ప్రకాశించు అన్ని పాటించాలని, ప్రయాణికులకు ఏ విధంగా ఉండాలో ప్రస్తుతం ఏవిధంగా ప్రయాణించాలో సూచన చేశారు.ప్రమాదాలు జరిగేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రయాణికులకు తెలియజేయాలని భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటప్ప పుల్లయ్య ప్రయాణికులకు సూచనలు చేశారు.ఎప్పటికప్పుడు తనిఖీలు ఉంటాయని ఏటువంటి అనుమతులు లేకపోయినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు.

# హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ పై అవగాహన

## ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి క్యాంపెయిన్

### నవజీవన్ ఆర్గనైజేషన్ -సి.సి- పి.యు- ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో







తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం సహకారంతో నవజీవన్ ఆర్గనైజేషన్ -సి.సి- పి.యు- ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి క్యాంపెయిన్" కార్యక్రమం ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన సదస్సును సూళ్లూరుపేట లోని " విక్రమ్ డిగ్రీ కాలేజ్" నందు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో భాగముగా ప్రాజెక్ట్ మేనేజర్ అయిన కె. బాలాజి మాట్లాడుతూ, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాప్తి కారకాలు, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ లక్షణాలు, అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, డ్రగ్స్ వాడకం వలన కలిగే ఇబ్బందులు, కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఎ.ఆర్.టి మందులు, ఏ.పి.శాక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ, మీ ద్వారా తెలియని వాళ్లకు తెలియజేయమని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాలేజ్ ప్రిన్సిపాల్ సి. ఉమామహేశ్వరరావు, లెక్చరర్ బి. రత్నయ్య, ఓ.ఆర్.డబ్ల్యూలు టి. నందిని, కె. మంజుల, ఎ.యన్.యమ్ జి. శ్రీ లత, పి.ఇ లు మరియు 60 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. తదుపరి జి.యస్ రోడ్ ఏరియాలో హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కల్పించడం కోసం మీటింగ్ మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో 70 మంది ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. వీరిలో 13 మంది ప్రజలుకు నవజీవన్ సంస్థ ఎ.యన్.యమ్ ద్వారా హెచ్.ఐ.వి పరీక్షలు చేయించి వారి స్థితిని వారికి తెలియజేయడం జరిగింది.

# వందన్ వికాస్ కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి ప్రాసెస్ చేసిన జీడిపప్పును వినియోగదారులకు విక్రయించే విధంగా ప్రోత్సహించాలి...

## రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్

రంపచోడవరం (ఎల్లో సింగం ప్రతినిధి):



శనివారం రాత్రి స్థానిక యూనియన్ బ్యాంక్ సమీపంలోని మహిళా మార్ట్ను ప్రాజెక్ట్ అధికారి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ రంపచోడవరం ఏజెన్సీలోని వందన్ వికాస కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన జీడిపిక్కలను ప్రాసెస్ చేసి సరసమైన ధరలకు అమ్మాలని మహిళా మార్ట్ ప్రతినిధులను ఆయన ఆదేశించారు. అదేవిధంగా ఈ ప్రాంతంలోనున్న ప్రజలు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన మహిళా మార్ట్ లో వివిధ రకాలైన నిత్యవసర వస్తువులు సరసమైన ధరలకు విక్రయించి మహిళా సంఘాలను ప్రోత్సహించాలని ఆయన అన్నారు. వివిధ రకాలైన నిత్యవసర వస్తువులు ఏయే ధరలకు అమ్ముచున్నది ఆయన ఆరా తీశారు.

# భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## సీఐ మురళీకృష్ణ

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం



గత కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కాళంగి నది, నెర్రి కాలువతో పాటు సూళ్లూరుపేట, తడ పరిసరాల్లోని చెరువులు ప్రమాద స్థాయికి చేరుకున్నాయని. మరో మూడు రోజులు పాటు భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేస్తున్నందున ప్రజలు చేపల వేటకు గానీ, చిన్న పిల్లలు ఈతకు గానీ కాలువలు, చెరువుల వద్దకు వెళ్లరాదని విజ్ఞప్తి చేశారు. నిర్లక్ష్యం అనేది ప్రాణాపాయం కావచ్చని హెచ్చరిస్తూ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసు సూచనలు పాటించాలని సూచించారు.

# నాగుల చవితి: దత్తగిరి నారాయణ తపోవనంలో నాగదేవతలకు ప్రత్యేక పూజలు

### లోక కల్యాణం కోసం ప్రార్థన: పీఠాధిపతి నాగేశ్వరమ్మ



చిట్వేల్/అక్టోబరు 25: ( ఎల్లో సింగం ప్రతినిధి)

నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని, శ్రీ శ్రీ శ్రీ దత్తగిరి నారాయణ తపోవన అభయ ఆంజనేయ స్వామి ఆశ్రమంలో శనివారం ప్రత్యేక పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆశ్రమ పీఠాధిపతి శ్రీమతి నాగేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి.ఆలయంలోని నాగ దేవతలకు పాలు, పసుపు, కుంకుమ, నూకలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి నాగేశ్వరమ్మ మాట్లాడుతూ.. నాగుల చవితి రోజున నాగ దేవతలను ఆరాధించడం వల్ల సకల దోషాలు తొలగి, కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరుస్తాయని తెలిపారు. లోకంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పద్మాతమ్మ, వెంకటసుబ్బయ్య, చంద్రశేఖర్ తదితర ఆశ్రమంలోని పెద్దలు, పలువురు భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రెండవ రోజు నాగిరెడ్డిపల్లి హైస్కూల్లో ఆధార్ కేంద్రం ఏర్పాటు



నందలూరు,అక్టోబర్ 25,(ఎల్లో సింగం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్లో అక్టోబర్ 23 నుంచి 30వ తారీకు వరకు విద్యార్థిని విద్యార్థుల కోసం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.ఈ ఆధార్ కేంద్రాల్లో 5 సంవత్సరాలు నుండి 17 సంవత్సరాల మధ్య వయసు పిల్లలు ఆధార బయోమెట్రిక్ వివరాలను ఉచితంగా చేసుకోవచ్చు.ఇందులో భాగంగా నాగిరెడ్డిపల్లి హైస్కూల్లో ప్రత్యేక ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసి అధికారులు ప్రభుత్వ సేవలు అందించారు.ఈ సేవల కోసం తల్లితండ్రులు పిల్లల బయోమెట్రిక్ కు సంబంధిత పత్రాలు మరియు దరఖాస్తు ఫారంతో పాటు పిల్లలను శిబిరాలకు తీసుకెళ్లాలి.ఈ ఉచిత ఆధార్ శిబిరాలు 23వ తేదీ నుండి 30వ తేదీ వరకు నందలూరు మండలంలోని పలు గ్రామపంచాయతీలో నిర్వహిస్తామని అధికారులు తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వ ముందుచూపుతో సాగర్ ఆయకట్టు చెరువులకు జలకళ

## ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు

**-నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు**

**-వేంపాడు మేజరు నుండి విడుదలవుతున్న సాగర్ వరద జలాలను పరిశీలించిన సాగునీటి సంఘాల ప్రతినిధులు, ఆయకట్టుదారులు**





రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ముందు చూపుతో నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ లోని ఆయకట్టు చెరువులు ముందుగానే సాగర్ వరద జలాలతో నిండి జలకళ వచ్చిందని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ చిట్టచివరి ప్రాంతమైన వేంపాడు మేజరుకు సాగర్ వరద జలాలు చేరుకున్న నేపథ్యంలో ఎడమ కాలువ 3వ జోన్ చిట్టచివరి ప్రాంతమైన వేంపాడు మేజరుకు సాగర్ వరద జలాలు చేరుకున్న నేపథ్యంలో శనివారం ఉదయం బాపులపాడు మండలం, కొత్తపల్లి గ్రామంలోని వేంపాడు మేజర్ 39 కి.మీ. దగ్గర నుంచి పొట్లకాయకుంట చెరువుకు విడుదల అవుతున్న సాగర్ వరద జలాలను మడిచర్ల డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ దేవినేని సత్యనారాయణ, బిళ్ళనపల్లి నీటి సంఘం అధ్యక్షులు కాకుమాను గోపి, బాపులపాడు మండలం టి.డి.పి. అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, కొత్తపల్లి గ్రామ టి.డి.పి. అధ్యక్షులు వల్లూరుపల్లి నానిలతో కలిసి పరిశీలించి సాగర్ జలాలకు పూలుజల్లి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ఎన్.ఎస్.పి. ఉన్నతాధికారులతో మాట్లాడి విశేష కృషి చేయటం వలన నాగార్జునసాగర్ డ్యామ్ నుండి 290 కి.మీ. ప్రయాణించి ఎన్నో అవరోధాలను దాటి ఆయకట్టు చివరి ప్రాంతానికి సాగర్ వరద జలాలు వస్తున్నాయని, ఈ నీటిని వృధా కాకుండా ఆయకట్టులోని అన్ని చెరువులకు నింపుకోవటానికి ఆయకట్టుదారులు సహకరించాలని, భూగర్భ జలాలు పెంపొందించుకోవటానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మడిచర్ల డిస్ట్రిబ్యూటరీ కమిటీ పరిధిలోని దిగువన మడిచర్ల, వేల్పుచర్ల, కొక్కిరిపాడు, భోగాపురం నీటి సంఘాల పరిధిలోని ఆయకట్టు చెరువులను ఇంకా సాగర్ వరద జలాలు నింపవలసి వున్నందున కాలువకు పైనున్న ఆయకట్టు దారులు, నీటి సంఘాల ప్రతినిధులు, ఎస్.ఎస్.పి. అధికారులు, యు.టి.ల దగ్గర నీరు వృధా కాకుండా దిగువ ప్రాంతం చేరటానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పొట్లకాయకుంటకు చేరుకున్న సాగర్ వరద జలాలను నీటి సంఘాల ప్రతినిధులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి దీనికి సహకరించిన ఆయకట్టుదారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టుదారులు అక్కినేని రవికుమార్, పల్నాటి భాస్కరరావు, కోరం దానియేలు, ఎన్. ఎస్.పి. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.ఎస్.డి.జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# హడ్డుబంగి ఆశ్రమ పాఠశాల వద్ద ఆదివాసీలు ఆందోళన

## ఐటీడీఏపీవో చొరవతో సద్దుమణిగిన వివాదం

సీతంపేట అక్టోబర్ 25(ఎల్లోసింగం)

హడ్డుబంగి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకుచెందిన 6వ తరగతి విద్యార్థి మండంగి కవితఅనారోగ్యంతో బాధపడుతూ విశాఖపట్నం కెజిహెచ్ లో శుక్రవారం మృతి చెందింది. మృతి దేహాన్నిఅంబులెన్స్ లో విశాఖ కేజిహెచ్ ఆసుపత్రి నుంచినేరుగా తన స్వగ్రామామైన డొంబంగి వలసగ్రామానికి తరలించారు. విద్యార్థి మృతినిజీర్ణించుకోలేని గ్రామస్తులు కుటుంబ సభ్యులుశనివారంఉదయం విద్యార్థి మృతదేహాన్ని హడ్డుబంగి ఆశ్రమ పాఠశాలకు తీసుకువచ్చినిరసన వ్యక్తం చేశారు.విద్యార్థినిమృతికిపాఠశాలయాజమాన్యం నిర్లక్ష్యం కారణమని నిరసిస్తూఆదివాసీలు మృతదేహంతో పాఠశాల ప్రధాన గేటువద్దఆందోళనకు దిగారు. పెద్ద సంఖ్యలోఆదివాసీలు పాఠశాలకు మృతదేహంతో చేరడంతోపరిస్థితి విషమించింది. ఈ విషయం తెలుసుకున్నఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూపర్ స్వప్న జగన్నాథ్.డిడి అన్నదొర పాఠశాలకు చేరుకున్నారు. విద్యార్థిమృతికి సంబంధించి అన్ని విధాల వైద్య పరీక్షలునిర్వహించి మెరుగైన వైద్యం అందించడంజరిగిందని ఈ సంఘటన బాధాకరమని పిఓఆదివాసీలకు స్పష్టం చేశారు. యాజమాన్యం తప్పుఏమీ లేదని క్షమించండి అంటూ రెండు చేతులుజోడించి పీవో ఆదివాసీలను వేడుకున్నారు. ఇదిలాఉండగా మన్యం జిల్లా సిపిఎం కార్యవర్గ సభ్యులుదారపాడు సర్పంచ్ జీలకర్రసుందరమ్మ. పత్తిక కుమార్ మాట్లాడుతూ ఆశ్రమపాఠశాలలో హెల్త్ వాలంటీర్లు నియామకంలేకపోవడం విద్యార్థులు ఆరోగ్యం పట్ల పూర్తి స్థాయిదృష్టి సారించకపోవడం వలన విద్యార్థులు తరచుతిరుపతిరావు.మృత్యువాత పడుతున్నారని ఇప్పటికీ విద్యార్థులు ఆరోగ్యం పట్ల పూర్తి స్థాయిదృష్టి సారించకపోవడం వలన విద్యార్థులు తరచుతిరుపతిరావు.మృత్యువాత పడుతున్నారని ఇప్పటికీ ఆరుగురుగిరిజన విద్యార్థులు మృతి చెందారని ఈ విషయంలోగిరిజన శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మొదటిసంతకం ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వర్కర్లునియమిస్తామని హామీ ఇచ్చి సంవత్సరాలుగడుస్తున్నా ఇ%%తవరకు అమలు



కాలేదనిమంత్రి కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారనిఆరోపించారు. కుమార్తె మృతి దేహం వద్ద రోదిస్తున్నతల్లి కన్నా లెగమ్మ ఇంటికి వెళ్లి పోదాం అనిఏడుస్తుండడంతో ప్రతి ఒక్కరు ఆ సంఘటన చూసిహృదయ విదారకరంగా మారింది. పెద్ద ఎత్తునహాస్టల్ వద్దకు ఆదివాసీలు చేరుకోవడంతో బత్తిలిసీతంపేట పాలకొండ ఎస్సైలు అమ్మన్నా రావు.అప్పారావు. ప్రయోగమూర్తి పాలకొండ సర్కిల్ఇన్స్పెక్టర్. ప్రసాదరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తునపోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# స్వర్ణముఖి నది ఘటనకు సిపిఎం దిగ్భ్రాంతి

**మృతుల కుటుంబాలను ఆదుకోవాలి.సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు.**


తిరుపతి (ఎల్లో సింగం)

తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం అగ్రహారానికి చెందిన ఏడుగురు యువకులు నిన్న ఈతకెళ్లి వరద ప్రవాహం ఉధృతం కావడంతో నలుగురు నీటిలో గల్లంతు కావడం. ఒకరు మరణించడం బాధాకరమని, మృతుల కుటుంబాలను ఆదుకోవానీ సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.పుట్టినరోజు నాడే బీటెక్ చదువుతున్న విద్యార్థి బాలు మరణించడం ఆ తల్లిదండ్రులను తీవ్రంగా కలిసి వేస్తుందని ఈ మరణాలకు ప్రభుత్వం బాధ్యత వహించి ఆ కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.స్వర్ణముఖి నది దాదాపు ఆరు కిలోమీటర్ల వెడల్పు ఉంటుంది. వర్షాకాలంలో వచ్చే నీరు సాఫీగా పోతుంటుంది. అయితే ఇసుకసురుల అడ్డగోలు వ్యాపారాల వల్ల స్వర్ణముఖిలో ఇసుకను రాత్రికి రాత్రి తోడేస్తున్నారని. దాదాపు 20 30 అడుగులు తీసుకొని తవ్వి పెద్ద పెద్ద గుంతలు చేస్తున్నారని అన్నారు. నీరు సమానంగా ఉండటంతో మోకాలి లోతు మాత్రమే అనుకుని అందులోకి దిగిన పిల్లలు పెద్ద పెద్ద గుంతలు ఉండటంతో ఉధృతి తట్టుకోలేక గల్లంత కావడానికి ఈ గుంతలే కారణమని ఎప్పటికైనా ఇసుకసురుల దందాను అరికట్టాలని ప్రమాదం జరిగిన ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు.

వందవాసి నాగరాజు
సిపిఎం జిల్లా కార్యదర్శి

## స్వర్ణముఖి నదిలో నలుగురు యువకుల మృతి చెందడం బాధాకరం : ఐరాల లోకేష్ రెడ్డి

తిరుపతి రూరల్ (ఎల్లో సింగం)



వేదాంతపురం వద్ద ఉన్న స్వర్ణ ముఖి నదిలో ఈతకని వెళ్ళిన నలుగురు యువకులు మ్రుతి చెందడం పట్ల చంద్రగిరి కాంగ్రెస్ ఇన్చార్జ్ ఐరాల లోకేష్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. చనిపోయిన వారి కుటుంబాలు దిగువ మధ్య తరగతి వారు కావడం, వారి కుటుంబాల్లో ఊహించని దుర్ఘటన జరగడం, వారికి తీరని లోటని ఆయన అన్నారు. చనిపోయిన యువకుల కుటుంబాలకు ప్రభుత్వం స్పందించి వెంటనే తలా 10 లక్షల రూపాయలు నష్టపరిహారం కింద చెల్లించాలని ఐరాల లోకేష్ రెడ్డి కోరారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in